ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -57 పేజీలు - 08 వెల - 06/-

సోమవారం 9 జూన్ 2025

# దత్తన్న అజాత శత్రువు

బండారు దత్తాత్రేయ 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం చంద్రబాబు...

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

దత్తాత్రేయ నిబద్ధత, సేవా దృక్పథాన్ని కొనియాడిన సీఎం చంద్రబాబు

యువతకు దత్తాత్రేయ జీవితం స్ఫూర్తిదాయకమని వెల్లడి

సామాన్యుడిగా మొదలై ఉన్నత శిఖరాలకు చేరిన ప్రస్థానమే ఈ పుస్తకం అన్న దత్తాత్రేయ





హైదరాబాద్ **జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):** హర్యానా గవర్నర్, సీనియర్ రాజకీయవేత్త బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల ప్రజాజీవితంలో దత్తాత్రేయ సాధించిన విజయాలు, ఆయన వ్యక్తిగత మైలురాళ్లు, సామాజిక సేవ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ఈ పుస్తకం కళ్లకు కడుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.మిగతాది 2లో...

## ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు
# అబ్బాయిలదే హవా!



ఇంజినీరింగ్‌లో హైదరాబాద్ విద్యార్థి అవనగంటి అనిరుధ్ రెడ్డికి మొదటి ర్యాంక్

ఇంజినీరింగ్ టాప్-10 ర్యాంకర్ల అందరూ అబ్బాయిలే

అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో కృష్ణా జిల్లా వాసి రామాయణం హర్షవర్ధన్‌కు ప్రథమ స్థానం

2లో

# తెలుగు రాష్ట్రాల్లో విషాదం...
## 9 మంది జలసమాధి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం తొమ్మిది మంది యువకులు మృతి

తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకులు నీట మునిగి మరణం

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లాలో సరస్సులో మునిగి ముగ్గురు విద్యార్థుల దుర్మరణం



2లో



# క్యాబినెట్ విస్తరణ

- ముగ్గురు మంత్రులు ప్రమాణం
- హాజరైన సీఎం, ఇతర మంత్రులు
- 15కు చేరిన మంత్రుల సంఖ్య
-భవిష్యత్‌లో మరో ముగ్గురికి అవకాశం

హైదరాబాద్ **జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో ఎమ్మెల్యేలు జీ వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వారితో ప్రమాణం చేయించారు. సీఎం ఏ రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జీ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మిగతాది 2లో...

## అమరావతిపై దుష్ప్రచారమే
# ఆ ముఠా ఉద్దేశం



ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర: పవన్

కఠిన చర్యలు తథ్యం: డిప్యూటీ సీఎం పవన్

పోలీసులు చట్ట ప్రకారం ముందుకెళ్తారు

**అమరావతి, జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):** 'రాజధాని అమరావతిపై కుల ముద్రలు వేసి, మహిళలను అవమానిస్తారా..? ఇక్కడ వెలసిల్లిన బౌద్ధాన్నీ అవహేళన చేస్తారా..?' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మండిపడ్డారు. అమరావతి మహిళలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజధానిపై కుట్రలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 'రాజధాని అమరావతి ప్రాంతంపై ఒక చానల్‌లో జర్నలిస్టు ముసుగులో ఒక వ్యక్తిచేసిన దారుణ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర దాగి ఉంది.మిగతాది 2లో...

# తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి : అమిత్ షా

**జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):**




తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో జరిగే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం అన్నారు. ఆయన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మదురై 'పరివర్తన' నగరంగా కీర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, ఎఐఎడిఎంకె కలసి ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమిళనాడులోనే కాదు పశ్చిమ బెంగాల్‌లో కూడా ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఏప్రిల్‌లో తాను తమిళనాడు సందర్శిస్తానని, ఎఐఎడిఎంకెతోసంబంధాలు పునరుద్ధరిస్తానని అన్నారు.మిగతాది 2లో...



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి

- అధికారిక లాంఛనాలతో రాయదుర్గం మహాప్రస్థానంలో అంత్యక్రియలు
-పాడె మోసిన కేటీఆర్, హరీశ్‌రావు
- నివాళులు అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, , మాజీ సీఎం కేసీఆర్ ,ఏపీ మంత్రి నారా లోకేశ్



హైదరాబాద్ **జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిచెందారు. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున చనిపోయారు. ఆయన మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, ఇతర ప్రముఖులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మిగతాది 2లో...





ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

# ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల... అబ్బాయిలదే హవా!

**హైదరాబాద్ జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2025 ఫలితాలు జూన్ 08, 2025న విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో ప్రకటించిన టాప్-10 ర్యాంకులన్నీ అబ్బాయిలే దక్కించుకోవడం గమనార్హం.




**ఇంజనీరింగ్‌లో టాపర్లు వీరే...**
ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన అవనగంటి అనిరుధ్ రెడ్డి 96.39 స్కోరుతో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు కైవసం చేసుకున్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన మాండవ్యపురం భాను చరణ్ రెడ్డి 95.57 స్కోరుతో రెండో ర్యాంకు సాధించగా, పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 94.75 స్కోరుతో మూడో ర్యాంకులో నిలిచారు.
తర్వాతి స్థానాల్లో నంద్యాల జిల్లా తిమ్మాపురానికి చెందిన యు. రామచరణ్ రెడ్డి నాలుగో ర్యాంకు, అనంతపురం న్యూటౌన్‌కు చెందిన భూపతి నితిన్ అగ్నిహోత్రి ఐదో ర్యాంకు, గుంటూరు వాస్తవ్యులు టి.విక్రమ్ లేవి ఆరో ర్యాంకు దక్కించుకున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన దేశిరెడ్డి మణిదీప్ రెడ్డి ఏడో ర్యాంకు, హన్మకొండ వడ్డేపల్లికి చెందిన ఎస్. త్రిశూల్ ఎనిమిదో ర్యాంకు, శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన ధర్మాన జ్ఞాన రుత్విక్ సాయి తొమ్మిదో ర్యాంకు, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన భద్రిరాజు వెంకటమణి ప్రీతమ్ పదో ర్యాంకు సాధించి సత్తా చాటారు.

**అగ్రికల్చర్, ఫార్మా విభాగంలోనూ ఉత్తమ ప్రతిభ**
అగ్రికల్చర్, ఫార్మా విభాగంలోనూ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విభాగంలో కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన రామాయణం వెంకట నాగసాయి హర్షవర్ధన్ మొదటి ర్యాంకు సాధించారు. రంగారెడ్డి జిల్లా చందానగర్‌కు చెందిన షన్ముఖ నిశాంత్ అక్షింతల రెండో ర్యాంకు, కోనసీమ జిల్లా ఆలమూరుకు చెందిన దేగల అకీరనంద వినయ్ మల్లేశ్ కుమార్ మూడో ర్యాంకు పొందారు.
ఇక ఇతర టాప్ ర్యాంకర్లలో హన్మకొండ వడ్డేపల్లికి చెందిన వై.షణ్ముఖ్ నాలుగో ర్యాంకు, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన యెలమోలు సత్య వెంకట్ ఐదో ర్యాంకు, కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన సిరిదెళ్ల శ్రీ సాయి గోవర్ధన్ ఆరో ర్యాంకు కైవసం చేసుకున్నారు. విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన జి. లక్ష్మీ చరణ్ ఏడో ర్యాంకు, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దర్భ కార్తిక్ రామ్ కిరీటి ఎనిమిదో ర్యాంకు, తూర్పుగోదావరి జిల్లా చాగళ్లుకు చెందిన కొడవటి మోహిత్ శ్రీరామ్ తొమ్మిదో ర్యాంకు, కాకినాడ జిల్లా తొండంగికి చెందిన దేశిన సూర్య చరణ్ పదో ర్యాంకు సాధించారు. ఈఏపీసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో విషాదం... 9 మంది జలసమాధి

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం తొమ్మిది మంది యువకులు మృతి**

**తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకులు నీట మునిగి మరణం**

**ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లాలో సరస్సులో మునిగి ముగ్గురు విద్యార్థుల దుర్మరణం**



తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం తీవ్ర విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మొత్తం తొమ్మిది మంది యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా కుటుంబాల్లో తీరని దుఃఖం అలుముకుంది. అధికారులు ఈ వివరాలను ఆదివారం వెల్లడించారు.

**తెలంగాణ: మేడిగడ్డలో ఆరుగురి నీట మునక**
తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి నదిపై ఉన్న మేడిగడ్డ బ్యారేజీ వద్ద శనివారం స్నానానికి వెళ్లి గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయి. మృతులను మధుసూదన్ (18), పి. శివ మనోజ్ (15), రక్షిత్ (13), కర్నాల సాగర్ (16), రామ్ చరణ్ (18), పి. రాహుల్ (19)గా గుర్తించారు. వీరంతా అంబటిపల్లి, కొర్లకుంట గ్రామాలకు చెందిన ఒకే కుటుంబ బంధువులు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఎనిమిది మంది బంధువుల వివాహ విందుకు హాజరైన తర్వాత సమీపంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్దకు శనివారం స్నానానికి వెళ్లారు. వీరితో పాటు పత్తి వెంకటస్వామి అనే మధ్యవయస్కుడు కూడా ఉన్నారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతుండగా, వెంకటస్వామి, మరో వ్యక్తి సురక్షితంగా బయటపడ్డారు. కాగా, మృతుల్లో మధుసూదన్, మనోజ్.. వెంకటస్వామి కుమారులు కావడం మరింత విషాదకరం. తొలుత ఇద్దరు బాలురు నీటిలో మునిగిపోతుండగా, వారిని కాపాడే ప్రయత్నంలో మిగిలినవారు కూడా ప్రాణాలు కోల్పోయారని తెలిసింది. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మేడిగడ్డ వద్ద గోదావరిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు.
ఈ ఘటనపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే భారీస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. నిపుణులైన ఈతగాళ్లు, మూడు బోట్ల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**ఆంధ్రప్రదేశ్: చెరువులో ముగ్గురు విద్యార్థుల మృతి**
ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివారం మరో విషాద ఘటన చోటుచేసుకుంది. డుంబ్రిగూడ మండలం గుంటసీమ పంచాయతీ కేంద్రంలోని ఓ చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు పదో తరగతి విద్యార్థులు నీట మునిగి మరణించారు. మృతులను కె. సుశాంత్, జి. భాను తేజం, సాయి కిరణ్‌గా గుర్తించారు.
పోలీసుల కథనం ప్రకారం, ఈ ముగ్గురు స్నేహితులు సెలవులు కావడంతో సరదాగా చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లారు. అయితే, లోతు అంచనా వేయలేక నీట మునిగి ప్రాణాలు విడిచారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.
ఈ రెండు ఘటనలతో తెలుగు రాష్ట్రాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేసవి సెలవులు, వర్షాకాలం ఆరంభంలో నీటి వనరుల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, నిపుణులు సూచిస్తున్నారు.

# క్యాబినెట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)
వివిధ కార్పొరేషన్ల చైర్ పర్సన్లు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.నూతనంగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆహ్వానితులందరూ అభినందనలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు పలువురు వారికి అభినందనలు చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందనీ, మంత్రివర్గ విస్తరణలో కూర్పుతో మరోసారి అది నిరూపితమైందని వారన్నారు. ఇప్పటికే కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ ద్వారా సామాజిక న్యాయాన్ని చాటిందన్నారు. కులగణనతో ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో తెలంగాణను రోల్ మోడల్‌గా చూస్తున్నారని తెలిపారు.

## 15కు చేరిన మంత్రుల సంఖ్య

నూతనంగా ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం సంఖ్య15కు చేరింది. అంతకుముందు సీఎంతో సహా 12 మంది మంత్రులు ఉన్నారు. ఆరు మంత్రిపదవులు ఖాళీగా ఉన్నాయి. విస్తరణలో వాటిని పూర్తిగా భర్తీ చేస్తారని భావించారు. కానీ ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పించారు. అసంతృప్తుల్ని బుజ్జగించే పనిలో కాంగ్రెస్ అధిష్టానం బిజీగా ఉంది. మరో మూడు మంత్రి పదవుల్ని భర్తీ చేసుకొనే అవకాశం సీఎం రేవంత్‌రెడ్డికి ఉంది. త్వరలో వాటిని కూడా భర్తీ చేస్తారని ప్రచారం జరుగుతుంది.

## సామాజిక సమీకరణాలు ఇలా

%నూతన మంత్రివర్గ విస్తరణ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి టీంలో సామాజిక సమీకరణాలు ఇలా ఉన్నాయి. రెడ్లు -4, బ్రాహ్మణ-1, వెలమ-1, కమ్మ-1 (మొత్తం ఓసీలు-7), బీసీలు-3, ఎస్సీలు-4 (ఇద్ద రు మాల, ఇద్దరు మాదిగ), ఎస్టీ-1 మంత్రులుగా ఉన్నారు.



## కొత్త మంత్రుల నేపథ్యమిదే..

గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ప్రముఖ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి వారసునిగా రాజకీయా ల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2013లో టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్)లో చేరారు. 2014 ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2016లో మళ్లీ టీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ టికెట్ దక్కక పోవడంతో 2019లో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. 2023లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన వివేక్ చెన్నూ రు ఎమ్మెల్యేగా గెలిచి, రేవంత్‌రెడ్డి సర్కారులో మంత్రిగా ప్రమాణం చేశారు.

అడ్లూరి లక్ష్మణ్‌ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే అడ్లూరి లక్ష్మణ్‌ను మంత్రి పదవి వరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 2,229 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1968లో కరీంనగర్ జిల్లాలో జన్మించారు. పెద్దపల్లి కళాశాలలో ఐటీఐ పూర్తి చేశారు. 1986-1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1996-2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2006లో ధర్మారం జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2010-2012 మధ్య కరీంనగర్ జడ్పీ చైర్మన్‌గా పని చేశారు. 2009లో అసెంబ్లీ ఎన్నికలు, 2010 ఉప ఎన్నికలో ఓడిపోయారు. 2013-14 మధ్య ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు.

వాకిటి శ్రీహరి
ఎమ్మెల్యే అయిన తొలిసారే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కింది. ఆయన 1972లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై 17,522 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2014-2018 మధ్య మక్తల్ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్‌లీడర్‌గా పనిచేశారు. 20012006 మధ్య మక్తల్ సర్పంచిగా ఉన్నారు. నారాయణ పేట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా పని చేశారు.

### సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి స్పష్టమైందని నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం రాజ్‌భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ దశల్లో పని చేసిన తనకు న్యాయం జరిగిందన్నారు. తనను గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియాగాంధీతో పాటు సహచర మంత్రులకు, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేసిన కాంగ్రెస్ అదే రీతిలో అన్ని విధాలుగా మాదిగలకు అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు. %-% మంత్రి అడ్లూరి లక్ష్మణ్

# దత్తన్న అజాత శత్రువు

(మొదటి పేజీ తరువాయి)
బీజేపీ నేతలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ మంత్రులు కూడా చంద్రబాబుతో ఉత్సాహంగా మాట్లాడుతూ కనిపించారు.బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' తెలుగు ప్రతిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, దత్తాత్రేయ నిబద్ధత, నిరాడంబరత, ప్రజా సంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ పుస్తకం భావి తరాల నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన జీవితంలోని ఒడిదొడుకులు, విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. సీనియర్ ప్రజా సేవకుల జీవితానుభవాలను గ్రంథస్థం చేయడం సమాజానికి ఎంతో అవసరమని, వారి కథనాలు మార్గదీపికలుగా ఉపయోగపడతాయని చంద్రబాబు అన్నారు.
ఇటీవలే, మే నెలలో ఢిల్లీలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ చేతుల మీదుగా దత్తాత్రేయ ఆత్మకథ హిందీ అనువాదం 'జనతా కీ కహానీ -మేరీ ఆత్మకథ' పేరుతో విడుదలైంది. దత్తాత్రేయ రాజకీయ, సామాజిక సేవను నిజాయితీగా పొందుపరిచిన ఈ పుస్తకం అప్పట్లో ప్రశంసలు అందుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని తెలుగు పాఠకులకు మరింత చేరువయ్యే లక్ష్యంతో నేడు తెలుగు అనువాదాన్ని విడుదల చేశారు. తెలుగు ప్రజలతో గవర్నర్‌కు ఉన్న లోతైన అనుబంధాన్ని ఈ పుస్తకం ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు.
తన ఆత్మకథ గురించి గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, ఇది తన సామాన్య జీవితం నుండి అత్యున్నత రాజ్యాంగ పదవుల వరకు సాగిన ప్రయాణానికి హృద్యమైన కథనమని తెలిపారు. తన తల్లి దివంగత ఈశ్వరమ్మ తనకు నేర్పిన సానుభూతి, అంకితభావం, సేవా విలువలే తన జీవితాన్ని, వృత్తిని తీర్చిదిద్దాయని ఆయన గుర్తుచేసుకున్నారు. తన జీవిత కథ యువతను నిబద్ధతతో, వినయంతో ప్రజాసేవ వైపు నడిపించాలని ఆశిస్తున్నట్లు దత్తాత్రేయ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం తెలుగు సాహిత్యం, ప్రజా జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తుందని, దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులలో ఒకరి వ్యక్తిగత, రాజకీయ ప్రస్థానాన్ని పాఠకులకు అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవలి విషాద సంఘటనల బాధితులకు నివాళులు అర్పించిన ప్రముఖులు, క్లిష్ట సమయాల్లో ఐక్యతను, స్థితిస్థాపకతను పెంపొందించడంలో నాయకత్వ పాత్రను నొక్కిచెప్పారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేమాగంటి గోపీనాథ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)
రాయదుర్గం మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఇటీవల డయాలసిస్ కూడా చేయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మాదాపూర్ కావూరిహిల్స్‌లోని తన నివాసంలో ఆయనకు గుండెపోటు రాగా, వెంటనే కుటుంబ సభ్యులు ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ఐసీయూలోనే 48 గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచినట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు మాగంటి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయనకు మెరుగైన వైద్యం అందుతుందని, ఆరోగ్యం నిలకడగానే ఉందని మీడియాకు వెల్లడించారు. కేటీఆర్ అర్ధాంతరంగా అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి మాగంటిని పరామర్శించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మాగంటి గోపీనాథ్‌కు బ్రెయిన్ డెడ్ అయ్యి మృతిచెందినట్టు ఏఐజీ వైద్యులు ప్రకటించారు.

**మహాప్రస్థానంలో అంత్యక్రియలు**
మాగంటి అంత్యక్రియలు రాయదుర్గంలోని సినీ ప్రముఖుల మహాప్రస్థానంలో నిర్వహించారు. ఇంటి నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ యాత్రలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు జరగ్గా.. ఆయన కుమారుడు మాగంటి మృతదేహానికి నిప్పుపెట్టారు.

**సీఎం, మంత్రులు, మాజీ సీఎం, ప్రముఖుల నివాళి**
ఎమ్మెల్యే మాగంటి మృతదేహాన్ని ఏఐజీ ఆస్పత్రి నుంచి మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి మాగంటి నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాగంటి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహాతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మాగంటి భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాజీ సీఎం కేసీఆర్ మాగంటి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాగంటి మృతదేహాన్ని చూసి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసానిచ్చారు. కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ దంపతులు మాగంటి ఇంటికి చేరుకుని నివాళి అర్పించారు. అలాగే.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఇతర బీజేపీ నేతలు మాగంటి మృతదేహానికి నివాళి అర్పించారు. వీరితోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఇతర నేతలు మాగంటికి నివాళి అర్పించారు.

## తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)
ఇదిలావుండగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ డిఎంకె ప్రభుత్వాన్ని తన ప్రసంగంలో విమర్శించారు. పశ్చిమ కొంగు ప్రాంతంలో పోలీసులు వయో వృద్ధులపై లక్షిత దాడులు చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందన్నారు. తాను వీలయినంత గరిష్ఠంగా అసెంబ్లీకి ఎంఎల్ఏలను తీసుకెళతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇదిలావుండగా పార్టీ కార్యకర్తలు సంకల్పంతో పనిచేయాలని, డిఎంకెను అధికారం నుంచి దించేసే లక్షంతో పనిచేయాలని బిజెపి నాయకుడు కె. అన్నామలై అన్నారు.

## అమరావతిపై దుష్ప్రచారమే ఆ ముఠా ఉద్దేశం

(మొదటి పేజీ తరువాయి)
వైసీపీ టీవీ చానల్ ద్వారా రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అని కామెంట్ చేయించారు. దారుణ వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు. అంటే.. ఇక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా..' అని పవన్ ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని.. అది సదరు వ్యక్తి అభిప్రాయం మాత్రమేనని ఆ చానల్ కూడా తప్పించుకోలేదన్నారు. వాటిని ప్రసారం చేయడమే కాకుండా.. చర్చ సందర్భంగా కనీసం ఖండించి, తప్పుబట్టలేదన్నారు. ఇలాంటి కుట్రలు, దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్న వారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. నీచ వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

## ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య

**అనంతపురం జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):**



అనంతపురం నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యకు గురైంది. స్థానిక రామకృష్ణ కాలనీకి చెందిన లక్ష్మీపతి కుమార్తె తన్మయి(19) నగరంలోని వివేకానంద కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదివింది. సెలవులు కావడంతో ఇంటి వద్దే ఉంటోంది. ఈ నెల 3వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. తల్లిదండ్రులు పలు ప్రాంతాల్లో గాలించినా జాడ తెలియలేదు. దీంతో 4న వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేరోజు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 7న కూడేరు మండలం గొట్కూరు సమీపంలో అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి పక్కన గుర్తుతెలియని శవం ఉందని పశువుల కాపరులు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తన్మయి తల్లిదండ్రులు.. అక్కడికి చేరుకుని, మృతదేహం తమ కుమార్తెదేనని గుర్తించారు. కాగా యాసిడ్ వంటి ప్రమాదకర ద్రావణాన్ని ఆమెపై పోసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. గుర్తించలేని విధంగా ముఖం పూర్తిగా కాలి, ఉబ్బిపోయి ఉండడంతోపాటు శరీరంపై కాలిన గుర్తులతోపాటు పటు చోట్ల బొబ్బలు ఉన్నాయి. దీంతో ఆమెను ఉద్దేశ పూర్వకంగానే దారుణంగా హింసించి చంపి ఉంటారని అనుమానిస్తున్నారు. తమ కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని, బాలు అనే యువకుడు గతంలో వేధించాడని తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. న్మయి రాయదుర్గానికి చెందిన బాలు, అనంతపురం ఐదోరోడ్డులో ఉంటున్న నరేశ్, ఫెర్రర్‌నగర్‌కు దినేశ్‌తో స్నేహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు నరేశ్, బాలు అనే యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దినేశ్ కోసం గాలిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్ లిస్ట్ ఆధారంగా విచారణ చేస్తున్నారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదిలీలు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి





## - ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక

**కర్నూలు ప్రతినిధి జూన్ 08(రిపబ్లిక్ న్యూస్):** ఉపాధ్యాయ సంఘాల తో చర్చ జరిగిన సందర్భంగా విద్యా శాఖ అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదలీ లను మాన్యువల్ కౌన్సిలింగ్ కాకుండ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలి అని నిర్ణయం వెలువడడం తో నేడు కర్నూలు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ మెమోరియల్ మునిపల్ హై స్కూల్ యందు నిరసన కార్యక్రమం చేపట్టారు. కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయం ను ముట్టడి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర నాయకులు ఆప్టా కాకి ప్రకాష్ రావు మరియు అపస్ సత్యనారాయణ సంయుక్త ప్రకటన చేశారు.నిరసన కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక కర్నూలు జిల్లా కన్వీనర్ సేవా లాల్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా యందు 8 సంవత్సరాల కాలం పూర్తి అయి కంపల్సరీ బదలీ కావలసిన 1500 మంది పైగా టీచర్లు మొత్తం 3500 పైగా ఖాళీలను ప్రాధాన్యత పరంగా వెబ్సైట్ యందు పొందుపరచాలి.ఈ ప్రాధాన్యత క్రమం లో పొరపాటు జరిగితే ఆ టీచర్ నష్టపోతారు అని చెప్పారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి గారు సెకండరీ గ్రేడ్ టీచరు లు అందరికీ జిల్లా పై పూర్తి అవగాహన ఉండటం సాధ్యం కాదు. కాబట్టి మాన్యువల్ కౌన్సిలింగ్ మంచిది అన్నారు. యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ వెబ్ కౌన్సిలింగ్ అనేది సెకండరీ గ్రేడ్ టీచర్లకు ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు పూర్తిగా నష్టదాయకం అని రేపు జరగబోయే కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడికి నంద్యాల మరియు కర్నూలు జిల్లా నుండి మహిళా ఉపాధ్యాయులు తరలి రావాలని, అధిక సంఖ్యలో హాజరు అయి వెబ్ కౌన్సిలింగ్ విధానం పై వ్యతిరేకత ను ప్రభుత్వం నకు తెలియచేయాలి అన్నారు . ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు గోకారి ప్రభుత్వం బదలీ యందు తక్కువ సంఖ్య లో ఉండే స్కూల్ అసిస్టెంట్ ల వెబ్ కౌన్సిలింగ్ లో అనేక సాంకేతిక లోపాలు బయటికి వస్తున్నాయి. వాటినే సరిదిద్దలేక పోతున్నారు. అటువంటిది అధిక సంఖ్యలో ఉండే సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఎలా వెబ్ కౌన్సిలింగ్ చేస్తారు అని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమం తర్వాత ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు జిల్లా విద్యాధికారి గారి కి సెకండరీ గ్రేడ్ టీచర్లకు వెబ్ కౌన్సిలింగ్ విధానం కు బదులుగా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి అని కోరుతూ,దాని కొరకు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయం ను ముట్టడి చేస్తాం అని నోటీస్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు నాయకులు కృష్ణా రెడ్డి, ధనుంజయ, రామపక్కి రెడ్డి, చాంద్ బాషా, రవి ప్రకాష్, రామక్రిష్ణ యు టి ఎఫ్ నాయకులు రవి కుమార్, నవీన్ పాటిల్, హేమంత్ కుమార్ సురేష్ కుమార్ ఎస్ టి యు నుండి గోకారి, జనార్ధన్, మౌలాలి, అజమ్ భాషా అపస్ నుండి నాగిరెడ్డి, నాగస్వామి ఆప్టా నుండి మధుసూదన్ రెడ్డి, సేవా లాల్ నాయక్, రాజసాగర్ , రఫీ ఎస్ జి టి ఎఫ్ నుండి లక్ష్మయ్య, రాజ శేఖర్ వై ఎస్ ఆర్ టి ఎ నుండి ప్రతాప్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

# యువతకు వాలీబాల్ కిట్లు,క్యారమ్ బోర్డ్ లను ఉచితముగా పంపిణీ చేసిన అంతర్జాతీయ సమాజ సేవకుడు

### సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు



**పాములపాడు జూన్ 8 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో అంతర్జాతీయ సమాజ సేవకుడు , సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువకులకు వాలీబాల్ కిట్లు,క్యారమ్ బోర్డ్ లను ఉచితముగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు యువతకు చాలా ముఖ్యమైనవనీ ఇవి ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. మానవ శరీరానికి క్రీడలు వ్యాయామంలాగా పని చేస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా క్రీడల్లో పాల్గొని, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువతకు సందేశం ఇచ్చారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి తోడ్పడాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు,రాజేష్,బోనపల్లె వినయ్,యువరాజు, భాస్కర్,చంద్ర,ప్రసాద్, స్వాములు,జనసేనశేషు,సంజీవ రాజు, శ్రీధర్,సుమన్, నాగరాజు, వసంత్, నాగేశ్వరావు, యోసేపు, శ్యాము, రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# లింగాల, ఇస్కాల గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం



**పాములపాడు జూన్ 8 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల పరిధిలోనీ, లింగాల %ు% ఇస్కాల గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంస్థ శాస్త్రవేత్త లు డాక్టర్ సుధాకర్ రైతులకు భూసార పరీక్షలు ఎరువులు వాడడంపై పశువుల ఎరువులు, పచ్చిరొట్టి ఎరువులు, కానీ పశువుల ఎరువు దిగుబడిలో రోగ నిరోధక శక్తి పెంచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని రైతులకు సలహాలు, సూచనలు చేశారు. చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. కేంద్ర వ్యవసాయ శాఖ అధికారి హేమలత పంట మార్పిడి, మొక్కజొన్న, మినుములు, కంది పంటలలో చీడ పీడల నివారణ చర్యల గురంచి, వాటి తట్టుకునే విత్తన రకాలను గురంచి తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఫనీశ్వర్ రెడ్డి, ఏఈఓ- మద్దిలేటి, వ్యవసాయ శాఖ సిబ్బంది, లింగాల ఉప సర్పంచ్ రంగస్వామి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ టైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారులకు అభినందన



**కర్నూలు, ప్రతినిధి జూన్08(రిపబ్లిక్ న్యూస్ )** నగరంలో ఆదివారం కొండారెడ్డి బురుజు కెఎంసి పార్క్ కాంప్లెక్స్ మార్షల్ ఆర్ట్స్ టైక్వాండో బ్లాక్ బెల్ట్ విజేతలకు అభినందించినబొల్లెద్దుల సాయి పవన్ కాంత్ 52 వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్బొల్లెద్దుల సాయి పవన్ కాంత్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్ టైక్వాండలో సాధన చేసి టైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు పేర్లు ఋషి బ్లాక్ బెల్ట్ 1 డాన్ కౌశిక్ బ్లాక్ బెల్ట్ 1 డాన్ జాహ్నవి బ్లాక్ బెల్ట్1డాన్ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో సాధన చేయాలని ఆరోగ్యానికి ఎంతో బాగుంటుందని తల్లిదండ్రులుమీ పిల్లలను క్రీడల వైపు సాధన చేయించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టైక్వాండో కర్నూలు జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు టైక్వాండో శిక్షకులు నందిని అశ్విని శ్రీ లలిత అజయ్ మల్లికార్జున తదితరులు పాల్గొనడం జరిగింది.

# వృద్ధాశ్రమానికి నిత్యవసర వస్తువులు అందించిన డా. శంకర్ శర్మ





**కర్నూలు, ప్రతినిధి జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్ )**కర్నూలు కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ మానవత్వాన్ని చాటుకున్నారు. కర్నూలు సమీపంలోని జీ. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వద్దనున్న టీజీవీ నగర్ లో ఉన్న కృపా వృద్ధాశ్రమానికి డాక్టర్ శంకర్ శర్మ నిత్యవసర సరుకులు అందజేశారు. మతిస్థిమితం లోని దాదాపు 30 మంది వృద్ధులకు కృపా వృద్ధాశ్రమంలో నిర్వహకులు అబ్రహం ఆశ్రమం కల్పించి వారిని పోషిస్తున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్. శంకర్ శర్మ ఆదివారం ఆశ్రమానికి వెళ్లి మానసిక వికలాంగులకు నిత్యవసర వస్తువులు అందించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ మానసికంగా సరిగా లేని వారికి ఆశ్రమం కల్పించి వారికి సేవలు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇలాంటి ఆశ్రమాలను నిర్వహించే వారికి సహాయం చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నిస్వార్థంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న అబ్రహం కుటుంబ సభ్యులను డాక్టర్. శంకర్ శర్మ అభినందించారు. భవిష్యత్తులో ఆశ్రమానికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ఈకార్యక్రమంలో కృపా వృద్ధాశ్రమం నిర్వహాకులు అబ్రహం పాల్గొన్నారు.

# కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి - సిపిఐ





**కర్నూలు ప్రతినిధి జూన్ 08(రిపబ్లిక్ న్యూస్)** సిపిఐ చేసే పోరాటానికి మద్దతుగా ప్రజలు కార్మికులు విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ సంతకం చేసి మద్దతు తెలిపారు .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ భారత కమ్యూనిస్టు పార్టీ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు గుత్తి పెట్రోల్ బంక్ శ్రీరామ కాలనీ లో డోన్ వెళ్లే బస్సు స్టాప్ వై జంక్షన్ దగ్గర సంతకాల సేకరణ సందర్భంగావారు ఈ విధంగా అన్నారు కర్నూలు నగరం నుండి విజయవాడకు విజయవాడ నుంచి కర్నూలుకు ఎక్స్ప్రెస్ ట్రైన్ నడపాలని అలాగే తిరుపతి నుండి కర్నూలుకు కర్నూలు నుండి తిరుపతికి ట్రైన్ ట్రైన్లు నడపాలని అన్నారు అదేవిధంగా గతంలో కరోనా సమయంలో రద్దయిన ప్యాసింజర్ రైలు అన్ని తిరిగి అవే సమయానికి నడపాలని వారు అన్నారు కర్నూల్ నగరం నుంచి విద్యార్థులు చాలామంది గుంటూరు విజయవాడ తదితర ప్రాంతాలనుండి వేల సంఖ్యలో పోవడం రావడం జరుగుతుంది వీరందరూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారే చాలామంది వీళ్లు భవిష్యత్తు కోసం అక్కడ చదవడానికి వెళుతున్నారు మరియు ఏదన్నా సెలవుల వచ్చినప్పుడు దసరా సంక్రాంతి ,వివిధ పండుగలు కర్నూలు తదితర ఏరియాలకు వచ్చినప్పుడు విజయవాడ నుంచి కర్నూలుకు వచ్చే రావడానికి అధిక మొత్తంలో చార్జీలు చెల్లించవలసి వస్తుంది కనుక ఇక్కడి విద్యార్థుల కు అధిక బారాలు పడకుండా చూడాలంటే నిత్యము కర్నూలు నుంచి విజయవాడకు విజయవాడ నుంచి కర్నూలుకు ట్రైన్ తిప్పవలెను అలాగే కర్నూల్ నగరం నుంచి కాకే ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రతినిత్యం తిరుపతికి పోతూ వస్తుంటారు ట్రైన్లు తక్కువ ఉండటం వలన ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారు కనుక కర్నూల్ నుండితిరుపతి - కర్నూల్ కు రోజు నడపవలెనని అలాగే కర్నూల్ నుండి డోన్ - గుంతకల్ మీదుగా ముంబైకి రాను పోను నేరుగా ఎక్స్ప్రెస్ రైలు నడపి ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కల్పించాలి డెమో ట్రైన్లలో లెట్రిన్ బాత్రూంలో ఉండే విధంగా చూడవలెనని అన్నారు అలాగే ట్రైన్ అంటే పేదవారికి ఉపయోగపడేది చాలా మటుకు ట్రైన్ కనుక పేదవారికి ఉపయోగపడే ప్యాసింజర్ రైళ్లను తిరిగి నడపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు నల్లన్న సీనియర్ నాయకుడు గిడ్డయ్య ఆచారి %ఎ% మహేష్ బాబు ప్రసాదుటీవీ9 మహేష్ రామాంజనేయులు %దీ%.రాముడు మారుతీ నగర్ మహేష్ రమేష్ బాబురావు వెంకటేష్ రాజ్ కుమార్ బి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి









**కర్నూలు ప్రతినిధి జూన్ 08(రిపబ్లిక్ న్యూస్)** ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయం ను ముట్టడి చేయడం జరిగింది. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నేడు కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం లో ఉన్న విద్యాధికారి కార్యాలయం ను ముట్టడి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు మరియు అపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు. ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ లు సేవా లాల్ నాయక్(ఆప్టా ), ఇస్మాయిల్ (ఎ పి టి ఎఫ్ 1937) అధ్యక్షత వహించారు.ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ 8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన సెకండరీ గ్రేడ్ టీచరు ప్రాధాన్యత క్రమం లో సుమారుగా 3500 ఖాళీ లు ఆప్షన్ గా ఇవ్వవలసి ఉంటుంది. జిల్లా పై పూర్తి అవగాహన ఉన్న వారు మాత్రమే ఆప్షన్ ఇవ్వగలరు. లేకపోతే ఇవ్వలేరు. అపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో మహిళా సెకండరీ గ్రేడ్ టీచర్లకు వెబ్ ఆప్షన్ అనేది ఒక రోజు లో ఇవ్వటం కష్టం పొరపాటు జరిగితే రెండు సంవత్సరాల పాటు కష్టాలు అనుభవించవలసి రావచ్చు అని చెప్పారు. కాబట్టి సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి, అంతవరకు ఈ ఉద్యమం ఆగదు అని చెప్పారు. యు టి ఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షుడు సురేశ్ గారు మాట్లాడుతూ అవసరం అయితే ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేసి మాన్యువల్ కౌన్సిలింగ్ ఇప్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో యు టి ఎఫ్ నుండి రవి కుమార్, నవీన్ పాటిల్, యెహోషువ, సుధాకర్, ప్రసాద్, రామక్రిష్ణ, హేమంత్ కుమార్ ఎస్ టి యు నుండి గోకారి, జనార్ధన్, సుంకన్న, వీర చంద్ర యాదవ్ పి ఆర్ టి యు నుండి కృష్ణా రెడ్డి, ధనుంజయ, రవి ప్రకాష్, రామ పక్కిర్ రెడ్డి, సయ్యద్ చాంద్, భాస్కర్ రెడ్డి ఎ పి టి ఎఫ్ 257 నుండి కె వి శివయ్య, పరశు రాం, మధు ఎ పి టి ఎఫ్ 1937 నుండి మరియానందం, రామ కృష్ణ, సాంబ శివుడు, నగరి శ్రీనివాస్, మాధవ స్వామి ఆప్టా నుండి మధుసూదన్ రెడ్డి, రాజ సాగర్, రఫీ, మహబూబ్ బాషా, వినోద్, మహేశ్ బాబు అపస్ నుండి నాగస్వామి, నాగిరెడ్డి ఎస్ జి టి ఎఫ్ నుండి లక్ష్మయ్య, రాజ శేఖర్ పి ఈ టి అసోసియేషన్ లక్ష్మయ్య వై ఎస్ ఆర్ టి ఎ నుండి ప్రతాప్ రెడ్డి హెడ్ మాస్టర్ అసోసియేషన్ నుండి శ్రీనివాస్ గారు మొదలైన నాయకులు మరియు అనేక మంది మహిళ ఉపాధ్యాయ ఉద్యోగులు పాల్గొనటం జరిగింది.

# మీ ఇంటిలో ఆడవాళ్ళని వేశ్యలుగా చూస్తున్నారా

## అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రాలయం మహిళా లోకం



**మంత్రాలయం జూన్ 8(రిపబ్లిక్ న్యూస్):-** అమరావతి ప్రాంత మహిళలను నీచంగా మాట్లాడిన వైసీపీ పేటీఎం కృష్ణంరాజు మాట్లాడించిన కొమ్మినేని శ్రీనివాసరావులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మంత్రాలయం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చిన కూటమి ప్రభుత్వ మహిళలు.మీ ఇంటి ఆడపడుచులను కూడా వేశ్యలుగా చూస్తున్నారా అంటూ తమ ఆగ్రహం వెలిబుచ్చారు.తాను నాశనం చేయాలనుకున్న రాజధాని అమరావతి మళ్ళీ పునర్నిర్మాణం చేసుకుంటుంటే ఇలాంటి విష పురుగులతో విష ప్రచారాలు చేయిస్తున్నాడు.అది ఒక అమరావతి వరకు అయితే అనుకోవచ్చు.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ మహిళలందరినీ అవమానించే స్థాయికి దిగజారాడు.నీలాంటి నీచులను ఐదు సంవత్సరాలు రాజధాని అమరావతి కోసం ఎదిరించి పోరాడిన మహిళల రైతులు వీర మహిళలు, రోజురోజుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్న నిన్ను ఏదో ఒక రోజు ఈ మహిళలే ఆదా పాతాళాన్ని తొక్కేస్తారు. ఆడవారిని అవమానించిన వారికి పుట్టగతులు లేకుండా పోయాయి ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలను దారుణంగా అవమానించిన జగన్, కొమ్మినేని, కృష్ణంరాజు తక్షణమే మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని మంత్రాలయం టౌన్ మహిళలు పల్లవి, సరస్వతి, అంజలి, ప్రభావతి, రాణమ్మ మల్లేశ్వరి మరియు అశోక్ రెడ్డి, వరదరాజులు ,%RK% రాఘవేంద్ర, మాణిక్యం రాజు, గురురాజ్ డిమాండ్ చేశారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888
సోమవారం 9 జూన్ 2025

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం, కళ్యాణదుర్గం జూన్ 8( రిపబ్లిక్ న్యూస్ ) :** నియోజకవర్గంలోని శెట్టూరు మండలంలో పెరుగుపాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుగు రామరాజు, కంబదూరు మండల మార్కెట్ యార్డు డైరెక్టర్ బాగేపల్లి రాజా ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులో జరిగిన బాగేపల్లి రాజా వెడ్స్ యముని ల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.ఎస్ ఆర్ ఇన్ఫ్రా డెవోలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, టీడీపీ సీనియర్ నాయకులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రాలయం ఎమ్మెల్యే కుటుంబం



**మంత్రాలయం జూన్9(రిపబ్లిక్ న్యూస్):-**మంత్రాలయం హెచ్ ఆర్ బి కళ్యాణ మంటపం నందు ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు జగదీష్ స్వామి కూతురు శ్వేత, చైతన్య బసవరాజుల వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ,వై సీతారామి రెడ్డి సతిమణీ మంత్రాలయం మండల యంపిపి గిరిజమ్మ ,ఎమ్మెల్యే సతీమణి జయమ్మ , సీనియర్ నాయకులు బాబురెడ్డి, ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి కూతురు ప్రియాంక, అల్లుడు వివేక్ రెడ్డి హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

## ఈ నెల 11 న షర్మిలా రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

### -డిసిసి జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి

**అనంతపురం,అర్బన్ జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా ఈనెల 11 న అనంతపురం జిల్లా విచ్చేస్తున్న సందర్భంగా ఆమె పర్యటనను విజయవంతం చేయాలని డిసిసి జిల్లా అధ్యక్షులు వై.మధూ సూదన్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో వై.ఎస్.షర్మిలా రెడ్డి అనంతపురం పర్యటనకు విచ్చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 10:00 గంటలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరుగబోయే సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బి.సి, జిల్లా మహిళా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసంఘటిత కార్మిక అధ్యక్షులు, అసంఘటిత కార్మిక రాష్ట్ర కార్యదర్శి, మైనార్టీ సెల్ అధ్యక్షులు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు తరలి వచ్చి షర్మిలా రెడ్డి పర్యటన దిగ్విజయం చేయాలని డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.



# దాతల సహాయంతో శాశ్వత నిర్మాణ భవనం ప్రారంభం

### హెూప్ 4 స్పందన అధ్యక్షురాలు కోట శర్వాణి










**అనంతపురం, కాటిగాని కాలువ 8 ( రిపబ్లిక్ న్యూస్ )**
రూరల్ మండల పరిధిలోని కాటిగాని కాలువ గ్రామంలో ఆశ్రయ అనాధాశ్రమంలో హెూప్ 4 స్పందన ,ఈ కామ్ ఈ ఎస్ ఏ , ఉత్తర అమెరికా తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆశ్రయ అనాధాశ్రయ కేంద్రం లో 30 మంది దివ్యాంగులకు,, బుద్ధి మాందిలు తదితరులకు రూ.25 లక్షల భారీ వ్యయంతో శాశ్వత నిర్మాణ భవనాన్ని నిర్మించారు. కోట శర్వాణి భవన నిర్మాణాన్ని ప్రారంభించారు.ఆశ్రయ అనాధాశ్రమం నిర్వాహకులు కుటుంబ సభ్యులు కృష్ణారెడ్డి ముందుగా హెూప్ 4 స్పందన ట్రస్ట్, ఏకమస, ఉత్తర అమెరికా తెలుగు సంఘం స్వచ్ఛంద సంస్థల యాజమాన్యానికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ట్రస్ట్ యాజమాన్యం అనాధాశ్రమంలో ఉన్న అనాధలను ప్రేమగా పలకరించారు. ఒక్కొక్కరితో సౌమ్యంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఆశ్రమంలో మీకు బాగుందా అని అడిగారు ట్రస్ట్ యాజమాన్యానికి అనాధలు ఆశ్రమంలో చేతులెత్తి దండం పెట్టారు. ఆశ్రమంలో అనాధలు కింద పడుకోకుండా ఆశ్రయానికి నూతనంగా పది మంచాలను వితరణ చేశారు. మంచి పౌష్టిక ఆహారంతో పాటు డ్రై ఫ్రూట్స్ ని అందిస్తామని ట్రస్ట్ యాజమాన్యం తెలిపారు.

అధైర్య పడొద్దు అండగా మేముంటామని అనాధలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కోట శర్వాణి మాట్లాడుతూ అమెరికా న్యూ జెర్సీ యూనివర్సిటీ నుంచి హెూప్ 4 స్పందన తరపున కోట శర్వాణి వచ్చానన్నారు. ఈ ఆర్గనైజేషన్ మొదలు పెట్టిదాదాపు పదమూడు పాడు నాలుగు ఏళ్లు అయిందన్నారు. మా లక్ష్యం ఉద్దేశమేమిటంటే ఎవరికి సహాయం కావాలో, ఎవరికి సహాయం అవసరమా సొంత ఆర్గనైజేషన్ను మంచిగా నడిపే వారికి సపోర్ట్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆశ్రయ అనాధాశ్రమానికి రూ.25 లక్షల రూపాయలను డొనేట్ చేసామన్నారు. అందరి మెంబర్స్ సపోర్ట్ తో ఇంకా భవిష్యత్తులో అందరికీ సపోర్ట్ చేయదలచుకున్నామన్నారు. ఎప్పుడైనా ఎవరికైనా సహాయం కావలసి వస్తే ప్రాపర్ గా ఆర్గనైజేషన్ రన్ చేస్తున్నారని తెలిస్తే వారికి హెూప్ 4 స్పందన ద్వారా ఫుల్ సపోర్ట్ ఇస్తామన్నారు.

### ఫోర్ ప్రాజెక్ట్స్ కు కార్యరూపం

వైస్ ప్రెసిడెంట్ కోటా లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ రఘు, మహేష్, రాజు, గణేష్, సుధాకర్ , చాలామంది వాలంటీర్స్ ఉన్నారు వారి వల్ల చేయగలుగుతున్నామన్నారు. ఫోర్ ప్రాజెక్ట్స్ కు కార్యరూపం 1. స్కూల్ కుసపోర్ట్ చేయడం 2. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్స్ 3. మంత్లీ మెడికల్ కిడ్స్. 4. డిజేబుల్ పీపుల్ కి వీల్ చైర్స్ అమలు చేశామన్నారు. లాస్ట్ ఫ్యూ ఇయర్స్ లోనే కోట్ర మిలియన్ డాలర్స్ ట్రేస్ చేసిఈ ప్రాజెక్టు మీద స్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఇదంతా అందరూ సపోర్ట్ వల్ల జరిగిందన్నారు.

### రూ. 25 లక్షల వ్యయంతో అనాధాశ్రమానికి నూతన భవనం ఏర్పాటు

ఆశ్రయ అనాధాశ్రమం వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు హెూప్ 4 స్పందన, ఈ కామ్ ఈ ఎస్ ఏ , ఉత్తర అమెరికా తెలుగు సంగం ఆధ్వర్యంలో రూ. 25 లక్షల వ్యయంతో ఆశ్రయ అనాధాశ్రమానికి శనివారం నూతన భవనాన్ని హెూప్ 4 స్పందన అధ్యక్షురాలు కోట శర్వాణి కుటుంబ సభ్యులు ఆశ్రయ అనాధాశ్రమానికి విచ్చేసి నూతన భవనాన్ని ప్రారంభించారన్నారు. పదుల సంఖ్యలో ఆస్రాయ నిర్వహకులకు 25 లక్షల రూపాయలు, 30 లక్షల రూపాయలు 40 లక్షల రూపాయలతో షెడ్ల నిర్మాణం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఆశ్రయ అనాధ ఆశ్రమానికి 4 స్పందన ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భవన నిర్మాణాన్ని ప్రారంభించారన్నారు. మరొకసారి హెూప్ 4 స్పందన,ఈ కామ్ ఈ ఎస్ ఏ , ఉత్తర అమెరికా తెలుగు సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రఘు, మహేష్, రాజు, గణేష్, సుధాకర్ , ఆశ్రయ అనాధాశ్రమం వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి దంపతులు, రెడ్డి ఆర్గనైజేషన్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

### రిజర్వేషన్ ఎంప్లాయస్ ఫెడరేషన్ దళిత గిరిజన ప్రజా సంఘాలు డిమాండ్



**శ్రీ సత్య సాయి, రామగిరి జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఉమ్మడి జిల్లాలో రామగిరి మండలంలోని ఓ గ్రామంలో దళిత మైనరు బాలికపై 14 మంది సామూహిక అత్యాచారం సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశారు.నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తండ్రి లేని దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేస్తూ ఆ వీడియోలు వైరల్ చేస్తూ ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేయడం చాలా సిగ్గుచేటన్నారు ఈ సంఘటన సభ్య సమాజం తల దించుకునేలా ఉందన్నారు కుల సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు విద్యార్థుల సంఘాలు మేధావులు అందరూ కలిసి ఖండించాలన్నారు.నిందితులు ఏ పార్టీకి చెందిన వారైనా ఏ కులానికి చెందిన వారైనా శిక్షించాలని సంఘాలు తీవ్రంగా ఖండించాయి.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా దళిత గిరిజనులను కాపాడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వాదేనని నాయకులు హెచ్చరించారు. దళిత బాలిక కుటుంబానికి రక్షణ కల్పిస్తూ ప్రభుత్వము సహాయ సహకారాలు అందించాలని నాయకులు తెలిపారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని త్వరలోనే పరామర్శించి జిల్లా కలెక్టర్ కి నివేదికలు అందిస్తామని నాయకులు తెలియజేశారు. గ్రామాలలో అత్యాచారాలు దాడులు ఆపాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఆపనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.

### ఆ బిడ్డకు న్యాయం చేసేంతవరకు పోరాడుతాం

**మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నగేష్**

మైనర్ బాలికపై ఆరు నెలలుగా అత్యాచారం చేసి వీడియో తీసీ కీచకులు బెదిరిస్తున్నారు.ఉమ్మడి జిల్లా రామగిరి ప్రాంతం లోనివెంకటాపురం గ్రామానికి అతి దగ్గరలో ఉన్న 9వతరగతి చదువుతున్న దళిత విద్యార్థిపై అదే గ్రామానికి చెందిన బాలిక పై సుమారుగా 14 యువకులు మంది అత్యాచారం చేశారు. సమాజం ఎటు పోతుందో ఒక సారి ఆలోచించండిప్రతి ఒక్కరూ ఈ ఘటన పై స్పందించి ఆ బిడ్డకు న్యాయం చేసేంతవరకు పోరాడుతామన్నారు.. ఈ మృగాలను నడిరోడ్డుపై ఎన్ కౌంటర్ చేయాలనీ అటువంటి చట్టాలు వచ్చేలా మనమందరం కలసి ఉద్యమిద్దామన్నారు.

### రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది

**సిపిఎం నగర కార్యదర్శి నల్లప్ప**

రామగిరి మండలంలోని ఏడు గుర్రాల పల్లి గ్రామంలో 13 సంవత్సరాల మైనర్ దళిత బాలికపై గత ఆరు నెలలుగా 14 మంది అత్యాచారం చేయడం అత్యంత పాశవికమైన ఘటనని సిపిఎం నగర కార్యదర్శి నల్లప్ప అన్నారు. అత్యాచారానికి ఒడిగట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని, రాజకీయాలకు అతీతంగా బాలికకు అండగా ఉండాలని, బాలిక కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితిని ఆసరా చేసుకొని నిందితులు అత్యాచారానికి పాల్పడడం దుర్మార్గం. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని కనపడుతున్నది. పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించి బాధిత బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని, రెవెన్యూ, పోలీసులు సకాలంలో బాధిత కుటుంబానికి సహాయ సహకారాలు అందివ్వాలని, బాలిక కుటుంబానికి రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కోరారు.

ఈ కార్యక్రమంలో కె.పి నారాయణస్వామి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మార్టరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న ,బండారు కుల్లాయప్ప ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు , డాక్టర్ హెచ్ రామచంద్ర , మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ , ఆర్ పి ఎస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు జీవి ఉజ్వల్ , చిన్న ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ నాయకులు , ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగు రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బండారు చంద్ర, యువసేన అధ్యక్షులు బాసాని శీను , అప్ప కమిటీ జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, లింగమయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు,బండారు హనుమంతు ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రకాష్ ,మారుతి ,ఓబుల్ రాజు, మల్లికార్జున, మణికంఠ, అశ్వత్ ,ఫైట్ ఫర్ రైట్ ఆర్టిఐ కెపి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మంత్రి ఉన్నప్పటికీ బాలికలకు భద్రత లేకుండా పోయింది

### మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### నిజ నిర్ధారణ కమిటీ డిమాండ్



**శ్రీ సత్య సాయి, రామగిరి జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్ )**
దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నిజ నిర్ధారణ కమిటీ నాయకులు సాకే హరి,కుల్లాయప్ప, సురేష్,పసులూరి ఓబులేసు, బికేఎస్ ఆనంద్, కదిరిప్ప,సుగామంచి శ్రీనివాసులు, నరేష్, హరినాథ్ రెడ్డిలు డిమాండ్ చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మైనర్ బాలికపై జరిగిన దారుణ దుశ్చర్య ఖండిస్తూ మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనుల మహిళలు బాలికలపై జరుగుతున్న అత్యాచార సంఘటనలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.అలాగే రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లిలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.తండ్రి చనిపోయి తల్లికి మతిస్థిమితం లేక అనాథగా బతుకుతున్న బాలికపై కామందులు కర్కశంగా ప్రవర్తించారని మండిపడ్డారు.దళిత మహిళ హెూం శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఎస్సీ,ఎస్టీల మహిళలకు బాలికలకు భద్రత కరువైందన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగమంటే దళితులపై గ్యాంగ్ రేప్ లు హత్యలు,దాడులు,దౌర్జన్యాలు చేయడమేనా అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అత్యాచారానికి గురైన కుటుంబానికి అన్ని రకాల న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటూ పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ,వన్నూరు స్వామి,దావీదు,ఎర్రి స్వామి,రాకెట్ల సూర్య నారాయణ,రామ్మోహన్ తదితరలు పాల్గొన్నారు.

# వికసిత కృషి సంకల్ప అభియాన్ పై అవగాహన

### సూచనలు చేసిన కెవికె శాస్త్రవేత్త రవి గౌడ్

**బండి ఆత్మకూరు, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత కృషి సంకల్ప అభియాన్ పై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆదివారం మండల వ్యవసాయ అధికారిని స్వాతి మండలంలోని ఈర్నపాడు, కడమల కాల్వ గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి గౌడ్ రైతులకు వ్యవసాయానికి సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. వరిలో ఎరువుల వాడకం మోతాదు మేరకే వాడలన్నారు. రసాయనిక ఎరువుల భారం తగ్గించుకొని నికర ఆదాయం పెంచుకోవాలని సూచించారు. అలాగే రైతులు కేవలం వ్యవసాయం మాత్రమే కాకుండా వాటి అనుబంధ రంగాలైన పశుపోషణ, ఉద్యానం వంటి వాటిపై దృష్టి సారించి వ్యవసాయాన్ని వ్యాపారంగా సముదాయంగా మార్చాలన్నారు. సాగు చేసిన పంటలతో అధిక ఆదాయం పొందే మార్గాలు కల్పించుకోవాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం ముందు రైతులు చేపట్టాల్సిన పనులపై ఆయన క్షుణ్ణంగా వివరించారు.భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం, విత్తన శుద్ధి, పంట మార్పిడిలతోపాటు అంతర పంట విధానాలపై రైతులు దృష్టి సారించాలన్నారు. మొక్కజొన్న కంది, వరి, పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగుళ్ల నివారణ కోసం పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై ఆయన అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారిని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మహేశ్వరి, అగ్రికల్చర్ అసిస్టెంట్ సామ్రాట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

# నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ఆ బిడ్డకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం -ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షు గుడిసె దేవానంద్

**శ్రీ సత్య సాయి, రామగిరి జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
రామగిరి మండలం లోని ఏడు గుర్రాల పల్లిలోని దళిత మైనర్ బాలిక ఆమె బంధువులను సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో పలకరించడం జరిగింది. వాటిపైన ప్రభుత్వం నుంచి పూర్తిగా నివేదికలు తీసుకోవడం. వీటిని జాతీయ ఎస్సీ కమిషన్ కు తీసుకెళ్తామన్నారు. ధర్మవరం డిఎస్పి, ముదిగుబ్బ సీఐ తో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కేసుని దృష్టిలో పెట్టుకొని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి తదితరులతో సమన్వయం చేసి నిజనిద్దాలనా కమిటీని వేసేమన్నారు.ఆ కమిటీ సాయంత్రం లోపల నివేదిక ఇస్తుందన్నారు.బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా 25 లక్షల రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐదు ఎకరాల భూమిని కల్పించి, ప్రభుత్వ ఉద్యోగం కల్పనకు కృషి చేసి ఆదుకోవాలని అన్నారు. కొంతమంది యువకులు వ్యసనాలకు బానిసై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు అన్నారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. రూ.25 లక్షలు రూపాయలతో పాటు 5 ఎకరాల భూమిని కల్పించి మైనర్ బాలికకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చదివించి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు . నిజం నిర్ధారణ కమిటీ ఆధారంగా తీసుకొని సత్యసాయి జిల్లా కలెక్టర్, హెూం శాఖ మంత్రి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని కలిసి ఆ బిడ్డకు న్యాయం జరిగేంతవరకు వారి తరఫున నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్, అశోక రెడ్డి, ప్రభు, శాంతి కుమార్, శివశం , చైతన్య కలిసి ఆ బిడ్డకు సపోర్ట్ ఉంటామని తెలియజేశారు.



## కకులయ్య వీధిలో పడివున్న చెట్టు మొద్దును

# పట్టించుకోని అధికారులు.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ కకులయ్య వీధిలో నాలుగు రోడ్ల కూడలి వద్ద కరెంటు వారు ఒక ఎండిపోయిన చెట్టును నరికాడు వైర్లకు ఇబ్బందులు కాకుండా అయితే పని అయిన తరువాత ఆ ఎండిన చెట్టును అక్కడే వదిలేసి వెళ్లిపోయారు అని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. పంచాయతీ సిబ్బందికి చెబితే వారు పట్టించుకోవడం లేదని చెప్పారు. కావున వీలయినంత త్వరగా అధికారులు స్పందించి సరిచేయవలసినదిగా కోరుతున్నారు.

# కృష్ణా తీరం.., యోగా తరంగం..

- హరిత బెర్మ్ పార్కులో యోగాంధ్ర కార్యక్రమం
- పెద్దఎత్తున పాల్గొన్న యోగా ఔత్సాహికులు
- ఒక్క మాసమే కాదు.. ప్రతిరోజూ యోగా సాధన చేయాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
భానుని లేలేత కిరణాలు ప్రకృతిని పలకరించే వేళ.. కృష్ణమ్మ చెంత హరిత బెర్మ్ పార్కులో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, యోగాను ఒక్క మాసానికే పరిమితం చేయకుండా ప్రజలు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించి, ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.ఆదివారం హరిత బెర్మ్ పార్కులో జిల్లా అధికార యంత్రాంగం, పర్యాటక శాఖ, ఆయుష్ శాఖ, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమంలో జేసీ ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర పాల్గొని యోగాసనాలను అభ్యసించారు. అనంతరం జేసీ ఇలక్కియ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగాసనాల సాధనతో కొత్త ఉత్సాహం వచ్చిందని.. తాను రోజూ యోగా సాధన చేస్తానని, ప్రజలందరూ తమకు వీలైనంత సమయాన్ని యోగాకు కేటాయించాలని సూచించారు. యోగాసనాలతో ఒక్క శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యమూ సొంతమవుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇదే విధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు జిల్లాలో ఇప్పటికే గాంధీహిల్, పవిత్ర సంగమం పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాని, ఆదివారం దాదాపు 2 వేల మందితో నదీముఖ పర్యాటక ప్రాంతమైన బెర్మ్ పార్కులో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బెర్మ్ పార్కును ప్రతిరోజూ చాలామంది పర్యాటకులు సందర్శిస్తారని.. ఇదేవిధంగా ప్రజలు తమకు వీలున్నప్పుడు పార్కును సందర్శించి, ప్రకృతిని ఆస్వాదించాలని జేసీ ఇలక్కియ సూచించారు.

**వార్డు సచివాలయం స్థాయిలో యోగా కార్యక్రమాలు: వీఎంసీ ధ్యానచంద్ర**

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి వార్డు సచివాలయం పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ప్రతి సచివాలయానికి తొమ్మిది మంది ట్రైనర్లను ఏర్పాటుచేసి ప్రజలకు యోగాసనాలు నేర్పిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర అన్నారు. ఒక్కో ట్రైనర్ దాదాపు 150 మందికి యోగాను నేర్పిస్తున్నట్లు వెల్లడించారు. సమాజంలోని ప్రతి వర్గానికి యోగాను చేరువచేసే ఉద్దేశంతో థీమ్ యోగాను నిర్వహిస్తున్నామని, నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా నామకరణం చేసి రోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.
కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, శిరీష యోగా అకడమీ విద్యార్థుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, యోగా గురు రామాంజనేయులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యోగా ఔత్సాహికులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాసీం వృద్ధాశ్రమం లో యోగ క్లాసులు నిర్వహించిన

# యోగ గురూజీ గాడిపర్తి సీతారాం.







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ యన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య వారి ఆదేశానుసారం అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ కార్యక్రమాలలో భాగంగా యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మాగల్లు గ్రామం లో ఆదివారం రోజున తహశీల్దార్ సురేష్ బాబు వారి ఆధ్వర్యం లో తహశీల్దార్ కార్యాలయ అధికారి శ్రీ రాములు వారి పర్యవేక్షణ లో ఖాసీం వృద్ధాశ్రమం లో గల వృద్ధులకు యోగా గురూజీ గాడిపర్తి సీతారామారావు, డాక్టర్.పి. రజనీ ప్రియ వారి సౌజన్యంతో యోగా క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ భారతదేశ వారసత్వ సంపద అయినా యోగా ను సమాజం లోని ప్రతి వర్గానికి చేరువ చేసేందుకు రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆయుష్ శాఖ , వయో వృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, సంయుక్తంగా ఆదివారం రోజు న ఖాసిం వృద్ధాశ్రమం లో వృద్ధులకు యోగ శిక్షణ జరిగింది. వృద్ధులకు యోగా గొప్పతనాన్ని తెలియజేసి తేలికగా ఉన్న వ్యాయామ ఆసనాలు, ప్రాణాయామం ,ధ్యానం నేర్పించడం జరిగింది. 25 మంది వృద్ధులు యోగ కార్యక్రమాలలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం లో నందిగామ మండలం తహశీల్దార్ కార్యాలయం అధికారి శ్రీరాములు, యోగాంధ్ర కో – ఆర్డినేటర్లు డాక్టర్. కృష్ణ మోహన్, డాక్టర్. కవిత , యోగ గురూజీ గాడిపర్తి సీతారాం , డాక్టర్. రజిని ప్రియ, తహశీల్దార్ కార్యాలయం వీ.ఆర్.ఓ. , ఖాసీం వృద్ధాశ్రమం సెక్రటరీ యస్.కె., కరిముల్ల, ఇతర అధికారులు , సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు









**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నాటికి రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగాసనాలు నేర్పించాలనే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోంది. ఇదే విధంగా ఎన్‌టీఆర్ జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు గ్రామ, వార్డు సచివాలయం స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారతదేశ వారసత్వ సంపద అయిన యోగాను సమాజంలోని ప్రతి వర్గానికి చేరువచేసేందుకు రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయుష్ శాఖ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్‌లోని వివిధ వృద్ధాశ్రమాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. విజయవాడ సీతారాంపురంలోని మమత సీనియర్ సిటిజన్ హోమ్, కేవీ కండ్రికలోని వృద్ధాశ్రమం, గుణదలలోని అమ్మా ఓల్డేజ్ హోంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ట్రైనర్లు యోగా విశిష్టత గురించి వివరించడంతో పాటు వయోవృద్ధులతో యోగాసనాలు అభ్యసింపజేశారు. సరళ యోగాసనాల ద్వారా ప్రతినిత్యం ఆరోగ్యంగా కొత్త ఉత్తేజంతో ఎలా ఉండొచ్చో వివరించారు. ప్రతిరోజూ తమ దినచర్యలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత సిబ్బందికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్ ఎల్ ఏ సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య వారి కార్యాలయం నందు శ్రీమతి తంగిరాల సౌమ్య వ్యక్తిగత కార్యదర్శి వీరబాబు సింగ్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక నేతలతో కలిసి సింగ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.

# నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.





**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)** పెనుగంచిప్రోలు మండలం గుమ్మిడిదుర్రు గ్రామం లో ఆయన మిత్రుడు కొమ్మినేని సత్యనారాయణ వారి బావమరిది వేమూరి శ్రీను వారి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం..

**అమరావతి వేశ్యల రాజధాని అని వ్యాఖ్యానించిన సాక్షి జర్నలిస్ట్ భారతి రెడ్డి కూడా నివాసముంటుంది**

**అమరావతి ప్రాంతంలోనే అని గుర్తు పెట్టుకోవాలి.**

**మహిళలను ఇలా అవమానకరంగా మాట్లాడటం చాలా అమానుషం ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. అమరావతిని వేశ్యల రాజధానిగా వ్యాఖ్యానించడంపై తీవ్రంగా మండిపడిన తంగిరాల సౌమ్య. భారతి రెడ్డి సాక్షాత్తు ఒక మహిళై ఉండి రాజధాని ప్రాంతంలో నివసిస్తూ మహిళలను కించపరుస్తూ ఉంటే చూస్తూ ఉండిపోవడం అమానుషం.తక్షణమే యావత్ మహిళా లోకానికి భారతి రెడ్డి నిసిగ్గుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు.అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు.అమరావతి ప్రాంతంలోనే నివసిస్తున్న భారతి రెడ్డి తన సాక్షి ఛానల్ ద్వారా అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలుగా అమానుష వ్యాఖ్యలను చేయించడం తన విచక్షణకే వదిలేస్తున్నాము.ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు.అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు.భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు.ఇటువంటి తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని తెలియజేశారు

# నూతనముగా ఏర్పాటు చేసిన ఐషర్ ట్రాక్టర్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్ ఎల్ ఏ సౌమ్య.




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం అంబారుపేట గ్రామం సత్తెమ్మ తల్లి దేవాలయం సమీపంలో నూతనముగా ఏర్పాటు చేసిన ఐషర్ ట్రాక్టర్ షోరూమ్ ను కూటమి నేతలతో కలసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ మేరకు ఐషర్ ట్రాక్టర్ షోరూమ్ యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888

# యావత్ మహిళా జాతి బాధపడేలా సాక్షి టీవీ లో అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన సాక్షి జర్నలిస్ట్ మరియు ఏపీటీవీ జర్నలిస్ట్ మీద కఠిన చర్యలు తీసుకోవాలి








**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ఆదేశానుసారం కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు సూచనలతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన మహిళా రైతులను మాత్రమే కాదు యావత్ మహిళా జాతి బాధపడేలా సాక్షి టీవీ లో అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏపీటీవీ జర్నలిస్ట్ కృష్ణంరాజు మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు ప్రసారం చేసిన సాక్షి టీవీ యజమాని భారతి రెడ్డి మీద కూడా చర్యలు తీసుకోవాలని కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెదేపా మహిళా నేతలు మరియు నాయకులు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చీడ పురుగుగా మారిన సాక్షి ఛానెల్ ను బహిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు నలనాగుల అరుణ, షేక్ మున్నీ, కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తా ఓంకార్, షేక్ బాజీ, గుత్తా రమేష్ ,మణికంఠ, నియోజకవర్గ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భాగవతుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఘనంగా గోదావరి ఛాంబర్ ప్రమాణ స్వీకారం




**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్)**వ్యాపారులను ఇటువంటి ఇబ్బందులు పాలు లేకుండా వారి శ్రేయస్సు కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. ఆదివారం కాకినాడలోని ఎన్ఎఫ్ఎల్ రోడ్లో ఉన్న ది గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా గ్రంధి నారాయణరావు (బాబ్జి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వనమాడి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో వ్యాపారులను ఎన్నో ఇబ్బందులు గురి చేసేవారన్నారు. కానీ ఇప్పుడు సంక్షేమ ప్రభుత్వం అధికారం రావడంతో అటువంటి ఇబ్బందులు ఏమీ ఉండవని కొండబాబు చెప్పారు. చాంబర్ కామర్స్ భవనం నిర్మాణం చివరి దశలో ఉందని దాన్ని పూర్తి చేసేందుకు సహకరిస్తానని వనమాడి చెప్పారు. ఇంకా ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి, సంక్షేమాలకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నూతనంగా ఎంఎస్ఎంఇ సంస్థలను ప్రారంభిస్తుందని దానిపై కార్యశాల నిర్వహించి వాటిని సద్విని పంచుకోవాలని సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు బాబ్జి మాట్లాడుతూ అందరి సహకారంతో తనకిచ్చిన బాధ్యతలు పూర్తిగా నెరవేరుస్తానని చెప్పారు. ఈ భవన పూర్తి చేసేందుకు అందరు సహకారం తీసుకుంటానని బాబ్జి చెప్పారు. కార్యదర్శిగా పసుమర్తి కాశీ విశ్వేశ్వర రావు, కోశాధికారి గుర్రం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా డేగల రమేష్ల పాటుగా పలువురితో నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చుశేఖర్, బాదం బాలకృష్ణ, కర్రి నారాయణరావుతో పాటుగా కిరాణా మర్చంట్ హోల్ సేల్ అసోసియేషన్, కిరాణా మర్చంట్స్ రిటైల్ అసోసియేషన్, టెంట్ హౌస్ అసోసియేషన్, హోటల్ అసోసియేషన్ నాయకులకు ప్రత్యేక సన్మానాలు చేశారు.ద

# 'భూమి తగాదాల్లో ప్రాణాలు పోగోట్టుకున్న బాధ్యులు',

## -రెవిన్యూ అధికారులు స్పందించి బాధ్యలకు న్యాయం చేయాలి"

## : మొరపెట్టుకుంటున్న, శ్రీరాములు కుటుంబ సభ్యులు



**కుప్పం నియోజకవర్గం జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్ ):**
చిత్తూరు జిల్లా, శాంతిపురం మండలం,వెదురుగుట్టపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 55/4 లో రెండు ఎకరాల 10 సెంట్లు భూమి కి సంబంధించి కుప్పం కోర్టులో కేసు నడుస్తోందని కాకర్లవంక గ్రామానికి చెందిన శ్రీరాములు తెలిపారు. అయితే ప్రత్యర్థులు తమ పొలంలో దౌర్జన్యంగా జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో దున్నడానికి ప్రయత్నించగా అడ్డుకున్న తన కూతురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, వీడియో చిత్రీకరిస్తున్న ఫోన్ ను దౌర్జన్యంగా లాక్కున్నారని శ్రీరాములు స్పష్టం చేశారు. గాయపడిన కుమార్తెను కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 35 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉన్న భూమిని కాజేయాలని చూస్తున్నారని అధికారులు స్పందించి న్యాయం చేయాలని శ్రీరాములు కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అడబిడ్డ అని చూడకుండా దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జనసేన పార్టీ కనమనపల్లి పంచాయతీ అధ్యక్షులు మణికంఠ పై భూమి వివాదాల్లో దాడి చేసిన వైసిపి తాండవ కృష్ణ



**గుడిపల్లి జూన్ 8(రిపబ్లిక్ న్యూస్ ):**
కనమనపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు మణికంఠ పై వైసీపీ కార్యకర్త తాండవ కృష్ణ కత్తులతో దాడి వివరాల్లికి వెళ్ళితే చిత్తూర్ జిల్లా గుడిపల్లి మండలం, కనమనపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీ చెందిన మణికంఠ (30) జనసేన అధ్యక్షుడుగ వున్నారు . మణికంఠకు పూర్వీకుల ఆస్తి 0. 70 సెంట్లు ను అదే గ్రామానికి చెందిన తాండవ కృష్ణ కుటుంబ సభ్యులు వైసీపీ ప్రభుత్వంలో తమ పేరుమీద ఆన్లైన్లో నమోదు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తమ 70 సెంట్లును సర్వే చేసి చూపాలని తాసిల్దార్ కు దరఖాస్తు చేసుకున్నాడు. గుడిపల్లి తాసిల్దార్ సీతారాం ఈనెల 10వ తేదీన ఇరువురికి నోటీసులు పంపారు. రెండు రోజుల క్రితం తాండవ కృష్ణ,ఫోన్ చేసి మణికంఠను చంపుతానని బెదిరించాడు. ఈ విషయమై మణికంఠ గుడిపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు . శనివారం సాయంత్రం మణికంఠ వెళ్లగా కాపు కాసిన తాండవ కృష్ణ బలమైన రాడ్డులు కత్తులతో దాడి చేశాడు. ఈ దాడి లో మణికంఠకు తీవ్ర గాయాలు అయింది. సమీప పొలాల వారు గుర్తించి మణికంఠ ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కుప్పం పి.ఎస్ ఆసుపత్రికి తరలించారు అంటూ మణికంఠ బంధువులు తెలియజేశారు.

# వర్షప్రదాయిని అయిన మద్దులమ్మ తల్లికి వరద పాశం పోస్తే వర్షాలు పడుతాయి.

## -ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ సమీపంలో గల రిజర్వు ఫారెస్ట్ లో స్వయంభుగా వెలసి ఉన్న మద్దులమ్మ తల్లికి వరద పాయసంలో ఆదివారం నాడు స్థానిక కూటమి నేతలు మరియు గొట్టుముక్కల గ్రామ ప్రజలతో కలిసి వరద పాశం పోసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పరిటాల, నక్కలం పేట, కంచికచర్ల, నరసింహారావు పాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాలు ప్రజలు హాజరవుతారని. వర్షప్రదాయిని అయిన మద్దులమ్మ తల్లికి వరద పాశం పోస్తే వర్షాలు పడతాయని ఇక్కడి ప్రజల నమ్మకం అని ఆమె తెలియజేశారు.

# అమరావతి ముమ్మాటికి దేవతల రాజధానే.!



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**ఈరోజు ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామంలో విషపు ఛానల్ సాక్షిలో అమరావతి రాజధానిపై తప్పుడు మాటలు, తప్పుడు కూతలు కూసిన ఊర కుక్కలపై మండిపడిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్. అనంతరం మునగచర్ల గ్రామ ప్రజలతో కలిసి కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు రఘురాంరాజు, దిష్టిబొమ్మలను దహనం చేసిన దృశ్యం. ఈ యొక్క కార్యక్రమంలో మునగచర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లురు నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సర్పంచ్ పంగులూరు నరసింహయ్య, గర్మిటి సురేష్, పెమసాని అశోక్, చంద్ర ప్రసాద్ నల్లజర్ల నాగేశ్వరరావు, బాపట్ల నాగేశ్వరావు ,బాపట్ల నారాయణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాది యరగొర్ల రామారావును రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి గౌరీ మణిగారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి. రంగారావు ఎన్టీఆర్ జిల్లా, నందిగామ కు చెందిన న్యాయవాది యరగొర్ల రామారావును రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ప్రాక్టీస్ అడ్వకేట్ సొసైటీ యొక్క ఆశయాలను న్యాయవాదుల అందరికీ తెలియపరిచే విధంగా చేస్తానని సొసైటీ ఇంకా బలపడే విధముగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, నన్ను రాష్ట్రస్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నుకున్నందుకు అధ్యక్షులు శ్రీమతి గౌరీ మణి వారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రంగారావు వారికి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ మంత్రి వర్గం లో నూతన నియామక ఎంపిక అభినందనీయం

## - బిసి, ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం కల్పించడం హర్షనీయం
## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి జంగ మహేందర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 08( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని ఎంపిక చేసి, బీసీ ఎస్సీ సామాజిక వర్గాలను గుర్తించి అత్యంత ప్రాధాన్యత కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన మంత్రులుగా నియామకమైన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహాక కార్యదర్శి జంగ మహేందర్ బి.సి యువజన సంఘం నాయకులు డోనూరి భూమా చారీ వేల్పుల రవి బీసీ సంక్షేమ సంఘం నాయకులు డేగ అశోక్ జంగ రాజు అంజి కిషన్ కుమార్ నగేష్ నర్సింగం గంగయ్య బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆశాలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.

**కనీస వేతనము26 వేలు ఇవ్వాలి. ఆశాలకు ప్రకటించిన రాయితీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు విడుదల చేయాలి**
**ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి అధ్యక్షురాలు సుహాసిని డిమాండ్**




ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం ఆశా వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆశలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సదస్సు డిమాండ్ చేసింది , కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు పెంచి ఉద్యోగ గుర్తింపు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెద్దలు శ్రీ చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గ్రాజువిటీ కింద 1 లక్ష, 50,000, 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వయోపరిమించిన పెంచుతూ మేటర్నటీ లీవుల కింద 180 రోజులు ఇస్తామని ప్రకటించడం జరిగింది ప్రకటనకు పరిమితం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఆశాలకు వేతనాలు పెంచాలని ఉద్యోగానికి భద్రత కల్పించాలని ఆశాల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల కు పెంచాలని, అధికారులు ఆశాలకు కేటాయించిన పనులనే చేపించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ 10 వేలు రూపాయలు ఇవ్వాలని 10 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సాధారణ సెలవులు ,వేతనముతో కూడిన సెలవులు ఇవ్వాలని, రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని, ఆశాలకు సంబంధం లేని రక్త పరీక్ష ,గల్ల పరీక్ష ,గల్ల సేకరణ పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు అన్నారు. ఆశాలా సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా మరోమారు ఉధృతమైన ఉద్యమాన్ని చేపట్టాల్సింది వస్తుందని తెలిపారు. . ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య,ఆశ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మరి,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత జిల్లా నాయకులు ఉషా రాణి ,హంస , షీబా,దివ్య భారతి ,గౌరీ,భువన, బ్యూల,రాజేశ్వరి లక్ష్మీ నీరజ , ఏఐటీయూసీ నాయకులు రాజేంద్ర సతీష్ సురేష్ యేసయ్య ముత్తు మరియు ఆశలు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర బహుకరణ వేడుకలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం మధిర ఆర్చి రోడ్డు ఆర్ ఎస్ గార్డెన్స్ నందు ఆదివారం నాడు కొల్లూరు రామకృష్ణ వారి మనమరాలి నూతన వస్త్ర బహుకరణ వేడుకకు స్థానిక నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ మేరకు చిరంజీవి జాహ్నవిని వారి కుటుంబ సభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# నూతన వస్త్ర బహుకరణ వేడుకలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట బీ కన్వెన్షన్ నందు ఆదివారం నాడు ప్రముఖ వైద్యులు డాక్టర్ సౌమ్య వారి కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకకు స్థానిక నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ మేరకు చిరంజీవిని వారి కుటుంబ సభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ద

# నూతన వస్త్ర బహుకరణ వేడుకలో

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు శృతి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నాడు ప్రముఖ వైద్యులు డాక్టర్ మహేంద్ర గారి కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకకు స్థానిక నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ మేరకు చిరంజీవి విహాన ను వారి కుటుంబ సభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు శృతి కన్వెన్షన్ హాల్ లో నందిగామ %ఖవీ=% స్వరా హాస్పిటల్ %వీణ ఐతీ%. మహేంద్ర వారి కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుక కు నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోకజె జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం పాత బస్టాండు బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ నందు ఆదివారం నాడు గుమ్మడవల్లి శ్రీనివాసరావు వారి కుమారుడి వివాహ వేడుకకు స్థానిక నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ నూతన మంత్రుల నియామక ఎంపిక అభినందనీయం

## - బిసి, ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం కల్పించడం హర్షనీయం
## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08( రిపబ్లిక్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని ఎంపిక చేసి, బీసీ ఎస్సీ సామాజిక వర్గాలను గుర్తించి అత్యంత ప్రాధాన్యత కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన మంత్రులుగా నియామకమైన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల ఆఖరికి బయో మైనింగ్ పూర్తి చేయాలి

## -నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు





**కర్నూలు, ప్రతినిధి జూన్ 08(రిపబ్లిక్ న్యూస్ )** గార్గేయపురం డంప్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ వచ్చే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదేశించారు. ఆదివారం ఆయన డంప్ యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ గార్గేయపురం డంప్ యార్డులో కొన్నేళ్ళ క్రితం బయో మైనింగ్ ప్రక్రియను చేపట్టిందని, డంప్ యార్డులో 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్ధాలకు చెత్తా శుద్దీకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికి 43 వేల మెట్రిక్ టన్నుల వ్యర్ధాలకు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. మిగిలిన 22 మెట్రిక్ టన్నుల వ్యర్ధాలను వచ్చే నెల ఆఖరికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రామెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేస్తారని, ప్లాస్టిక్, ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. కాగా అంతకుముందు కమిషనర్.. ఏ.క్యాంపు, బళ్ళారి చౌరస్తా, యస్.ఏ.పి. క్యాంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఏ.క్యాంపులో పలు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్యలను గమనించిన కమిషనర్, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ టీ హోటల్ వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో సంబంధిత హోటల్ నిర్వాహకుడిపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే యస్ఏపి క్యాంపు, బళ్ళారి చౌరస్తా వద్ద నూతన బైపాస్ రహదారిని కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారుడు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# కే.బానకచర్ల చర్చ్ నిర్మాణానికి 10 వేలు విరాళం అందజేసిన అంతర్జాతీయ సమాజ సేవకుడు, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు



**పాములపాడు జూన్ 8 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని, పాత బానకచర్ల గ్రామంలో ఉన్న సి ఎస్ ఐ చర్చ్ నిర్మాణ అభివృద్ధి పనులకు తన వంతు సహాయంగా అంతర్జాతీయ సమాజసేవకుడు %ఉ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు10,000/- రూపాయలు విరాళంగా అందించారు. దేవుని పనిలో నాకు అవకాశం కల్పించినందుకు సంఘస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి పనులకు తమ వంతు సహకారము ఎల్లపుడు ఉంటుందని సంఘానికి తెలియజేశారు. స్థానిక చర్చ్ పాస్టర్ దాసరి.సురేష్ బాబు ప్రార్ధన చేసారు. అనంతరం పాస్టర్, సంఘ పెద్దలు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు కి శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చ్ పాస్టర్ దాసరి సురేష్ బాబు,మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు,రాజేష్, బోనపల్లె.వినయ్, స్వామి దాసు మరియు స్థానిక సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద
# పట్టపగలే వెలుగుతున్న లైట్లు



**బనగానపల్లె జూన్ 08 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె లో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు పట్టపగలు మిట్ట మధ్యాహ్నం ఒంటిగంట అవుతున్న లైట్లు వెలుగుతూనే ఉన్నాయి విద్యుత్ ఆదా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎల్ఇడి బల్బులను తీసుకొచ్చింది క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు పట్టించుకోక పోవడంతో నేడు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో పగటివేళలో లైట్లు సైతం వెలుగుతుండటంపై పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# కార్పొరేట్ ముసుగులో ‘ విద్య ‘ వ్యాపారం

## ఫీజుల దోపిడీని అరికట్టకపోతే విద్యార్థుల ప్రాణాలకు ముప్పు

### జిల్లాలో అనుమతులు లేని విద్యాసంస్థలను సీజ్ చేయాలి నిద్ర ‘మత్తు’ వదలని జిల్లా విద్యాధికారులు

### విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో పోస్టర్ల విడుదల




**అనంతపురం, ఎడ్యుకేషన్ జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ లు మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడానికి భయపడుతున్నారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు వివిధ రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఫీజుల రూపంలోలక్షల రూపాయలు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకపోయినా సీబీఎస్సీ ని ఏర్పాటు చేసుకొని ఇక్కడున్నటువంటి విద్యార్థులను కర్నూలుకి తీసుకొని వెళ్లి పరీక్షలు రాయిస్తున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలు చేస్తున్నటువంటి విద్యా దోపిడీ మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విద్య వ్యవస్థలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆంతర్యం ఏమిటో తెలపాలన్నారు. విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ విద్యార్థి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పిపుస్తకాల అమ్మకాలలో వేలకు వేల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలి నో బ్యాక్ డే ఉండాలి క్రీడలు ఆడించాలని పత్రికా ప్రకటన ఇస్తున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించకుండా వారిని యంత్రాల్లాగా తయారు చేస్తున్నారని విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరించే తీరును ముమ్మాటికి ఖండిస్తున్నామని ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు



విద్యా సమస్యలు చేస్తున్న దోపిడీని అడ్డుకట్టకపోతే ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులు మంజునాథ్, సహాయ కార్యదర్శి సమీర్ ,పవన్, తేజ,నాగరాజు, ఎస్ఎఫ్ఐ జయవర్ధన్, ఏఐఎస్బి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని

# తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్







**కర్నూలు, ప్రతినిధి జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తెలిపారు..ఆదివారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు..యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఆర్డీఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు.. అందులో భాగంగానే యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. ఈరోజు ఇక్కడ నిర్వహించిన కార్యక్రమాన్ని చాలా విజయవంతం చేశారని ఇదే స్ఫూర్తితో జూన్ 21వ తేదీ నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ %ూజ% సుధాకర్ రెడ్డి, సైనిక్ వెల్ఫేర్ అధికారి, కర్నూల్ మండల తహసీల్దార్ రమేష్,దిన్నెదేవరపాడు సర్పంచ్ మాధవస్వామితాండ్రపాడు సర్పంచ్ జయన్న, టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తమ్ రెడ్డి, యోగా అసోసియేషన్ కార్యదర్శిఅవినాష్, యోగ శిక్షకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో
# భీభత్సం సృష్టించిన వర్షం

**- భారీ గాలులకు పడిపోయిన వృక్షాలు**
**- రాకపోకలకు అంతరాయం**
**- స్పందించిన మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి**

-



**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం భీభత్సం సృష్టించింది. మండల కేంద్రమైన తిమ్మాపురం, అబ్బీపురం, బుక్కాపురం, తమ్మడపల్లె తదితర గ్రామంలో భారీ గాలులు, వర్షం కారణంగా ప్రజలు, ప్రయాణికులు తీవ్రవస్తులు పడ్డారు. భారీ గాలులతో కూడిన వర్షం రావడంతో నంద్యాల నుంచి మహానంది వెళ్లే మార్గంలో అల్లినగరం, బుక్కాపురం, తమ్మడపల్లె గ్రామాల వద్ద భారీ వృక్షాలు నేలకు ఒరిగాయి. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది వెంటనే రాత్రి రహదారి వెంట పర్యటించి రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను జెసిబి సహాయంతో తొలగించడంతో వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. అబ్బీపురం గ్రామంలోని కస్తూర్బా పాఠశాల వద్ద ఉన్న గిరిజన కాలనీలో వర్షపు నీరు చేరడంతో గిరిజనులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎన్ని పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని సిపిఐ మండల కార్యదర్శి సామేలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.





## నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన

# ఉచిత వడుగుల (ఖాతన) శస్త్ర చికిత్స శిబిరం





**నంద్యాల..జూన్ 08(రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన ఉచిత వడుగుల (ఖాతన) శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా,నంద్యాల టూ టౌన్ సిఐ ఇస్మాయిల్,స్థానిక నూర్ నర్సింగ్ హోమ్ ఆవరణంలో నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి పైగా ముస్లిం, దూదేకుల నిరుపేదల చిన్నారులకు అధునాతన శాస్త్రీయ, స్టెరిలైజ్ పద్ధతిలో డాక్టర్ బాబన్ సహకారంతో ఉచిత ఒడుగుల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నంద్యాల దూదేకుల సంఘం పట్టణ అధ్యక్షుడు కంకర షేక్షావలి, జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ జి.హుస్సేన్ పీరా, నంద్యాల 2వ పట్టణ సీఐ ఇస్మాయిల్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు వస్త్రము బ్రెడ్డు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, పట్టణ కోశాధికారి సోమశేఖర్, దూదేకుల సంఘం నాయకులు బాలు, ఎంపిటిసి సుభాను, రిటైర్డ్ టీచర్ వసుమతి, పోస్టల్ హసన్, డిజిటల్ దస్తగిరి, గోస్పాడు మాజీ ఎంపీటీసీ హుస్సేను, పొగాకు సెక్స, ఎల్ఐసి భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలు, యూత్ నాయకులు గబ్బర్ దస్తగిరి, నూరు నర్సింగ్ హోమ్ సిబ్బంది దయాకర్ రంగా లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా గారు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల పైగా ఎంతో విలువైన అత్యంత ఆధునిక పద్ధతులతో స్టెరిలైజ్ విధానాలతో ప్రతి సంవత్సరం డాక్టర్ బాబన్ సంప్రదాయ పద్ధతులతో ఉచిత ఒడుగులు నిర్వహించడం చాలా గొప్ప విషయమని కొనియాడారుఅలాగే ఇస్మాయిల్ మాట్లాడుతూ బాబాను కి తోడుగా నంద్యాల దూదేకుల సంఘం ఒడుగులు చేయించుకున్న ప్రతి ఒక్కరికి ఎర్రని వస్త్రము బ్రెడ్డు మందులు ఉచితంగా చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.డాక్టర్ భాబాన్ మాట్లాడుతూ నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా జిల్లా కమిటీని పట్టణ కమిటీని సిద్ధం చేస్తామన్నారు.ఉదయం ఐదున్నర గంటల నుండి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా చక్కటి వసతులతో శిబిరం ఏర్పాటుచేసిన దూదేకుల సంఘం వారిని వారి సేవలను అందరూ కొనియాడారు.

# ఆర్డీటీ కోసం మాతో కలిసిరండి

టీడీపీ ప్రజాప్రతినిధులకు అనంత సూచన
మాపై విమర్శలు మాని. ఆర్డీటీ కష్టాలు తీర్చండి
రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర
ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ కాక ఆర్డీటీ సేవలకు అంతరాయం
పరిష్కారం అయ్యే వరకు వెనుకాడేది లేదు
వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, కళ్యాణదుర్గం, జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్ ):** అమ్మ పెట్టదు.. అడుక్కు తిననివ్వదు అన్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధుల తీరు ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ కోసం విమర్శలు చేయడం మాని రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' ఆదివారం శెట్టూరు మండలంలో కొనసాగింది. బచ్చేహళ్లి నుంచి ప్రారంభమై లక్ష్మంపల్లి వద్ద ముగిసింది. పెద్ద ఎత్తున రైతులు ట్రాక్టర్లతో తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ ఇక్కడి పేదల జీవితాలతో ముడిపడి ఉన్న సంస్థ అని తెలిపారు. తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రకు అన్ని రాజకీయ పక్షాలు కలిసిరావాలని కోరారు. ఆర్డీటీ సంస్థ ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాం నుంచే ఆర్డీటీకి ఇబ్బందులు ప్రారంభం అయ్యారని తమపై విమర్శలు చేయడంపై అనంత వెంకటరామిరెడ్డి ధీటుగా బదులిచ్చారు. వైసీపీ హయాంలో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ఎన్నడూ ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్య జఠిలమైందన్నారు. ఆర్డీటీ సంస్థ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో అనేక గ్రామాల్లో సేవలు అందిస్తోందని చెప్పారు. 55 ఏళ్లుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు మరువలేనివన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ సంస్థల నుంచి విరాళాలే కీలకమని తెలిపారు. ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్‌కు ఆటంకాలు కలగడం వల్ల ఎంతో మంది పేదలకు నష్టం కలుగుతోందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ సెట్ నిలిచిపోవడంతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను చేరువ చేసే కార్యక్రమం నలిచిపోయిందని తెలిపారు. ఇతర సేవలపై కూడా ప్రభావం పడుతోందని.. రెండు నెలలుగా ఆర్డీటీ కోసం ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఆర్డీటీ సంస్థ తన సేవలను మొదటగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రారంభించిందని, అందుకే మాజీ ఎంపీ రంగయ్య జూన్ 4వ తేదీన ఈ నియోకజవర్గంలో ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారని స్పష్టం చేశారు. మొదట్లో అధికార పార్టీ నేతలు ఆటంకాలు కలిగించినా ప్రజల మద్దతుతో ఈరోజు నిరాటంకంగా పాదయాత్ర కొనసాగుతోందని చెప్పారు. ఓడిపోయిన పార్టీ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఆర్డీటీని వాడుకుంటోందని అధికార పార్టీ నేతలు తమపై విమర్శలు చేయడం తగదన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉంటామని స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. టీడీపీ ప్రజాప్రతినిధులు, బీజేపీకి చెందిన మంత్రి ఉమ్మడి జిల్లాలో ఉన్నారని.. ఆర్డీటీ సమస్యను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పడానికే వాళ్లు పరిమితం అవుతున్నారన్నారు. ఆర్డీటీకి రెన్యూవల్ సమస్య ప్రారంభం అయ్యాక రెండు సార్లు కేంద్ర హోం మంత్రిని చంద్రబాబు కలిశారని, ప్రధానిని కూడా ఒకసారి కలిశారన్నారు. నారా లోకేష్ కుటుంబ సమేతంగా ప్రధానిని కలిశారని గుర్తు చేశారు. ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభం సమయంలో కూడా రాష్ట్రానికి ప్రధాని వచ్చారని తెలిపారు. ఈ సమయాల్లో అసలు ఆర్డీటీ సమస్యను ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. తమపై రాజకీయ విమర్శలు మాని కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఇదే తరుణంలో రాజకీయాలకు అతీతంగా పాదయాత్రలో అందరూ పాల్గొనవచ్చని సూచించారు. జిల్లా ప్రజలకు పోరాటం కొత్త కాదని, ఆర్డీటీ సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**








**అనంతపురం, వైద్యం జూన్ 08 ( రిపబ్లిక్ న్యూస్ ):** రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం రాత్రి అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఆర్థో వార్డు, సర్జరీ వార్డులో గార్లదిన్నె మండలం తిమ్మంపేట గ్రామం సమీపంలో శనివారం రాత్రి లారీ, బొలెరో వాహనం ఢీకొని గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు అండగా ఉంటామని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్థో హెచ్.ఓ.డి డా.ఆత్మరాం, ఆర్ఎంఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహానంది టోల్ గేట్ల వద్ద పోలీసుల తనిఖీలు



**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది దేవస్థానం పరిధిలోని టోల్‌గేట్ వద్ద పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. దేవస్థానం ఆవరణలోకి మద్యం, మాంసం తదితర నిషేధిత వస్తువులు తీసుకురాకుండా చర్యలు చేపట్టారు. మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మహానంది టు నంద్యాల, మహానంది టు గాజులపల్లె వైపు ఉన్న టోల్‌గేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మహానంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం..."రద్దు

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్):** నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను అనివార్య కారణాల వలన రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు (ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## చెడు నడత కలిగిన షీట్ హోల్డర్స్ కు కౌన్సిలింగ్.





**నంద్యాల క్రైం, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ చర్యలలో భాగంగా, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, సస్పెక్ట్ షీట్ హోల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు. అలాగే, జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు

**కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## టిడిపి నాయకులపై వైసీపీ నాయకుల దాడి

**15 మంది వైసీపీ నాయకులు ఇంటిపై దాడి చేయడంతో ముగ్గురుకు తీవ్ర గాయాలు**

**కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)** టిడిపి నాయకులు రాజలింగం పై వైసీపీ నేతలు దాడి చేశారు. ఆదివారం సాయంత్రం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ శ్రీనివాస నగర్ లో టీడీపీ నాయకుల ఇంటిపై వెళ్లి 15 మంది వైసీపీ నాయకులు ముకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారు. నిద్రలో ఉన్న రామలింగను అతని భార్య, సుభద్రను, కుమారుడు వెంకటరమణాను తీవ్రంగా గాయపరిచారు. వైసీపీకి చెందిన అబ్రహం, రాంబాబు గతంలో కూడా వీరిపై దాడి చేశారని బాధితులు తెలిపారు. ఒకసారి గా 15 మంది ఇంటిపై కి దాడి చేయడం దారుణమన్నారు. గతంలో వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయిందని తెలిపారు. రాజలింగంకు ఏడున్నర లక్ష డబ్బులు ఇవ్వాలని ఆ విషయంలో గతంలో కూడా గొడవలు జరిగాయని అప్పుడు కూడా మాపై దాడి చేశారని తెలిపారు. టిడిపికి మద్దతు ఇచ్చినందుకే తమపై దాడి స్థానికులు 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. బాధితులు కర్నూల్ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కర్నూలు నాలుగో పట్టణ ఎస్సై కిషోర్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వారి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మీడియా రంగంలో రామోజీరావు ఒక శిఖరం

## ఘనంగా ప్రథమ వర్ధంతి కార్యక్రమం -ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, రాప్తాడు జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్) :**
తెలుగు మీడియా రంగంలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు ఒక శిఖరం లాంటి వ్యక్తి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరని లోటు అన్నారు. విలువలతో కూడిన జర్నలిజానికి నిలువెత్తు రూపం రామోజీరావు అన్నారు. ఆయన ప్రభావం తెలుగు రాష్ట్రాల పై ఎప్పటికీ ఉంటుందన్నారు. తమ కుటుంబానికి ఆయనతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని ఆయన మరణం మాకు ఎప్పటికీ లోటుగానే ఉంటుందన్నారు.

## అమరావతి పై తప్పుగా ఆరోపణలు చేసిన వారిపై

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)
అమరావతి గురించి సాక్షి డిబేట్లో అమరావతి వేశ్యల రాజధాని గా మాట్లాడి, అమరావతి ప్రాంత పరిసర ప్రాంత ప్రజల మనోభావాలను కించపరుస్తూ, మరి ముఖ్యంగా స్త్రీల మనోభావాలను కించపరుస్తూ,కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాల్సిందిగా,అమరావతి ప్రాంత పరిరక్షణ కమిటీ సభ్యులు, పోలీస్ స్టేషన్ లో చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా ఫిర్యాదు చేశారు.

## ప్రమాణ పూర్తిగా ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం.

## అంటున్న గత కేసుల నేపథ్యంలో

## సమశ్యాత్మక వివాదాల్లో చర్యల లో పాల్గొన్న వ్యక్తులు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఈరోజు పోలీసు వారు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్ మరియు మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సి ఐ శ్రీ వైవిఎల్వి నాయుడు , ఎస్సై శాతకర్ణి, ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## పార్టీ విధేయుడిగా పేరు సంపాదించుకున్న అడ్లూరి

## -మొదటి సారి ఎమ్మెల్యే గా గెలిచిన అడ్లూరి కి దక్కిన అవకాశం





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ధర్మపురి నియోజకవర్గ ఏమ్మెల్యే ప్రస్తుత ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనూహ్యంగా మంత్రి పదవి దక్కించుకున్నరు అడ్లూరి కి రాజకీయ జన్మనిచ్చింది ధర్మారం మండలం మొదటి సారి గా ఆయన ధర్మారం జడ్పిటీసీ గా గెలుపొందిన ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగిన అడ్లూరి ఈ రోజు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కొత్తగా నియమితులైన ముగ్గురు మంత్రులతో రాజ్‌భవన్‌లో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు గవర్నర్ కొత్తగా గడ్డం వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ వాకిటి శ్రీహరితో మంత్రులుగా ప్రమాణం చేయించారు. నూతన మంత్రులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు రాజ్‌భవన్ దర్బార్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు, ప్రభుత్వ



సలహాదారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

**నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు**
ధర్మపురి నియోజక వర్గం లో ని గ్రామస్తాయి కార్యకర్తలు పలు గ్రామాలలో స్వీట్లు పంపిణ చేసి టపాకాయులు పేల్చారు మరికొందరు కార్యకర్తలు హైదరాబాద్ కు తరలివెళ్లారు

**ధర్మారం మండల ప్రజలు అభివృద్ధి పై ఆశలు,**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జన్మించిన అడ్లూరి లక్ష్మణ్



కుమార్ రాజకీయంగా జన్మనిచ్చింది మాత్రం ధర్మారం మండలం మొదటి సారిగా జడ్పిటిసి గా గెలుపొంది అంచెలంచెలు గా ఇప్పుడు మంత్రి గా అవకాశం దక్కింది ధర్మారం మండల ప్రజలు ఇప్పుడు ఆబివృద్ధి పై ఆశలు పెట్టుకున్నరు నియోజకవర్గం లో ధర్మారం ను మున్సిపాలిటీ గా మార్చుడం ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం తో పాటు సెంట్రల్ లైటింగ్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇలా మండలం లో ఏర్పాటు చేస్తారని మండలానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తారని మండల ప్రజలు ఆశిస్తున్నారు

# పరిటాల గ్రామంలో జనసేన జెండా దిమ్మెను ఆవిష్కరించిన

## ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మండలం, పరిటాల గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా దిమ్మెను ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను. అనంతరం, నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి మరియు కూటమి నాయకులతో కలిసి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నందిగామ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గాలు ప్రజా రాజధాని అమరావతి దగ్గరలో ఉండటం శుభపరిణామమని, రెండు నియోజకవర్గాలలో గ్రామాల్లో వ్యవసాయంతో పాటుగా పరిశ్రమలు రావాలని ఆకాంక్షించారు. గతంలో రాష్ట్రానికి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి నుండి ఇవాళ ప్రజా రాజధాని అమరావతి అని చెప్పగలుగుతున్నాం అంటే అది కూటమి ప్రభుత్వ ఘనతే అని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రజా రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు చేయించడం తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భవిష్యత్తులో మరెన్నో కేంద్ర , రాష్ట్ర పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ



ఏర్పాటులో జనసేన పార్టీ అధ్యక్షులు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ వారి త్యాగం మరియు వ్యూహం ఎంతో ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ వారు ఒక నిబద్ధతతో ఎంతో నిజాయితీతో ప్రభుత్వంలో పనిచేస్తున్నారని, అదే విధంగా కూటమి పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల పై దృష్టి నిలపాలని, రాబోవు ఎన్నికలలో మరల కూటమి పార్టీలు కలిసికట్టుగా విజయం సాధించాలని , దాని కోసం ప్రతి గ్రామంలో జనసేన పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని జనసైనికులను కోరారు. కంచికచర్ల నుండి పరిటాల



గ్రామం వరకు జనసైనికులు భారీ స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, కంచికచర్ల జనసేన పార్టీ అధ్యక్షులు నాయిని సతీష్, కంచికచర్ల తెలుగుదేశం మండల అధ్యక్షులు, ఏ ఎమ్ సి చైర్మన్ కోగంటి బాబు, చలమల మధు, బొమిశెట్టి భాస్కరావు, దేవిరెడ్డి శ్రీనివాస్ గ్రామ జనసేన నాయకులు ?పురమా కాళేశ్వరం, కొమ్మ నరేష్, పురమ వెంకట ప్రసాద్, బ్రహ్మం, జగ్గయ్యపేట జనసేన నాయకులు షౌకత్ అలీ, తునికిపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యాల్లో అనంత హడావుడి



**అనంతపురం, కళ్యాణదుర్గం జూన్ 8 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిన శుభ కార్యక్రమాల్లో వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి హడావిడి చేశారు. ఆ పార్టీకి చెందిన నాయకుల గృహ ప్రవేశాలు, వివాహాల్లో. పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం మండలం పరిధిలోని దాసంపల్లి గ్రామంలో వైయస్సార్ సీపీ నాయకులు శంకర్ రెడ్డి నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం కంబదూరు మండలం పరిధిలోని అండేపల్లి గ్రామంలో వైయస్సార్ సీపీ నాయకులు తిమ్మయ్య కుమార్తె వివాహ వేడుకలకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయనతో పాటు సీనియర్ నాయకులు తిప్పేస్వామి, రఘునాథ్ రెడ్డి, తిమ్మరాయుడు, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపక్ష వైసిపి పార్టీపై మండిపడ్డ అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి




**అవుకు జూన్ 08 రిపబ్లిక్ న్యూస్**
అవుకు టీడీపీ కార్యాలం నందు మండల అధ్యక్షుడుఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ మహిళలపై అసభ్యమాటలు మాట్లాడించడం సాక్షి మీడియాకు కి పద్ధతికాదని మహిళలను గౌరవించడం నేర్చుకోవాలని చెప్పారు, టీడీపీ కార్యకర్త వైఎస్ భారతి రెడ్డి గారిని అసభ్యంగా మాట్లాడితే వెంటనే అరెస్టు చేయించి జైల్లో వేయించిన ఘనత టీడీపీ పార్టీకే చెందుతుంది అన్నారు ప్రతిపక్ష వైసీపీ పార్టీ నాయకులు వారి బులుగు మీడియా వారు అభివృద్ధి మీద మాట్లాడటం మానేసి నీచమైన రాజకీయం చేయడం చాలా అన్యామని చేతనైతే అభివృద్ధి గురించి మాట్లాడాలని తెలిపారుకార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లిఖార్జున రెడ్డి టిడిపి నాయకులు వంగాల పరమేశ్వర్ రెడ్డి ఏపీ జిసిసి రాష్ట్ర డైరెక్టర్ అరుణ్ నాయక్ తిక్కన్న తదితరులు పాల్గొన్నారు

## అడ్లూరి కి మంత్రివర్గం లో చోటు

# కల్పించడం పట్ల హర్షణీయం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ముగ్గురు మంత్రుల నియామకం చేపట్టిన సందర్భంగా, నూతనంగా నియామకమైన ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ అంబారిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి జరిపారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్ తో పాటు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆరెల్లి మహేష్, గౌడ సంఘం నాయకుడు తనుగుల సత్యనారాయణ గౌడ్, బొమ్మగాని రమేష్ గౌడ్ కుమ్మరి సంఘం అధ్యక్షుడు దుంపటి చంద్రయ్య,, దుంపటి శ్రవణ్, పద్మశాలి సంఘ నాయకుడు కోమటిపల్లి అఖిల్, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు జువ్వ లక్ష్మణ్, చెరుక రాంబాబు,, యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు అల్లంల రాయమల్లు. ఎలుక నర్సయ్య, శంకరయ్య, అల్లంల రాజయ్య లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..